నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com



హైదరాబాద్ మంగళవారం 23-3-2021 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :27 సంచిక: 191 పేజీలు: 4 వెల: రూ.1/-

తెలంగాణ ఉద్యోగులకు సిఎం కెసిఆర్ బొనాంజా

30శాతం ఫిట్‌మెంట్ ఇస్తూ అసెంబ్లీలో కీలక ప్రకటన
ఉద్యోగుల వయోపరిమితి 61 ఏళ్లకు పెంపు
రిటైర్మెంట్ గ్రాట్యుటీ 12 లక్షలనుంచి 16 లక్షలకు పెంపు
అన్నిరకాల ఉద్యోగులకు పిఆర్సీ వర్తించేలా ప్రకటన
హర్షం వ్యక్తం చేస్తూ కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఉద్యోగ సంఘాలు

హైదరాబాద్,మార్చి22(ఆర్ఎన్ఎ): తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు ముఖ్యమంత్రి కేసీఆర్ శుభవార్త వినిపించారు. విమర్శలను పటాపంచలు చేస్తూ పిఆర్సీ ప్రకటించారు. గత కొన్నాళ్లుగా వస్తున్న వ్యతిరేక విమర్శలను తన తాజా ప్రకటనతో చెక్ పెట్టారు. అలాగే ఉద్యోగుల్లో ఉన్న అనుమానాలను సైతం తొలగించారు. బిజెపి, కాంగ్రెస్ తదితర పార్టీలు గత కొంతకాలంగా చేస్తున్న వమిర్శలకు సైతం కెసిఆర్ తన ప్రకటనతో చెక్ పెట్టారు. మొత్తంగా ఆలస్యంగా అయినా బొనాంజా దక్కింది. ఊహించిన దానికి మించిన వరాలు ప్రకటించారు. తాను ఉద్యోగ పక్షపాతినని మరోమారు నిరూపించుకున్నారు. కరోనా కారణంగా ఆలస్యమైనా... ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉన్నా ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు 30 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించారు. అలాగే రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ వయసును 61 సంవత్సరాలకు పెంచుతున్నామని స్పష్టం చేశారు. రిటైర్మెంట్ గ్రాట్యుటీని కూడా 12 లక్షలనుంచి 16 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. సోమవారం శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి కేసీఆర్ పీఆర్సీపై ప్రకటన చేశారు. 30 శాతం ఫిట్‌మెంట్ ఉత్తర్వులు ఏప్రిల్ 1, 2021 నుంచి అమల్లోకి వస్తాయన్నారు.

త్వరలోనే ప్రమోషన్ల పక్రియ చేపట్టి.. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామన్నారు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్, హోంగార్డులకు, వీఆర్ఏ, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలకు కూడా పీఆర్సీ వర్తిస్తుందని సీఎం ప్రకటించారు. కరోనా వల్ల ఈసారి వేతన సవరణ ఆలస్యమై ందన్నారు. ఉద్యోగుల వేతన సవరణ ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి చేసుకుంటున్నామని చెప్పారు. పీఆర్సీపై త్రిసభ్య కమిటీ అన్ని ఉద్యోగ సంఘాలతో చర్చించింది. ఉద్యమంలో ఉద్యోగుల పాత్ర అనిర్వచనీయమైనది అని కొనియాడారు. ఉమ్మడి ఏపీలో టీఎన్జీవో తెగించి పోరాడిందన్నారు. టిఎన్జీవో అన్న పదమే తెలంగాణ అస్తిత్వానికి కారణమన్నారు. తెలంగాణ సోయిని నిలిపి ఉంచడంలో టీఎన్జీవో స్ఫూర్తి మరువలేనిది అని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వారు చేసిన పోరాటం మరువలేదనిదన్నారు. నిర్బంధాన్ని సైతం లెక్కచేయకుండా అండగా నిలిచారని అన్నారు. ఉద్యోగ సంఘాల నేతలు మమత, మామిళ్ల రాజేందర్ తదితరులతో తాను పలుదఫాలుగా చర్చించిన అనంతరం ఓ నిర్ణయానికి వచ్చానని అన్నారు.

ఉద్యోగ సంఘాల నేతలతో పలుమార్లు చర్చించానని, కరోనా, ఆర్థికమాంద్యం కారణంగా ఆలస్యం అయ్యిం దన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులు కీలక పాత్ర పోషించారని, అన్ని విభాగాల ఉద్యోగుల అందరికీ పీఆర్సీ వర్తిస్తుందన్నారు. మానవీయ కోణంలో వేతనాలు పెంచామని ఆయన అన్నారు. ప్రమోషన్ల తర్వాత ఏర్పడే ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. ప్రతి ఐదేళ్ల ప్రకారం పీఆర్సీ పెంచామన్నారు.

ఇప్పటి వరకు 80 శాతం ఉద్యోగాల ప్రమోషన్ పక్రియ పూర్తి అయ్యిందన్నారు. వెంటనే అంతర్ జిల్లాల బదిలీలు ఉంటాయని తెలిపారు. పెన్షనర్ల వయోపరిమితిని 75 ఏళ్ల నుంచి 70 ఏళ్లకు కుదిస్తున్నట్టు ప్రకటనలో తెలిపారు. ఈ రకంగా తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు 30 శాతం ఫిట్‌మెంట్‌ను ప్రకటించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ వయసును 61

సంవత్సరాలకు పెంచుతున్నామని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి కేసీఆర్ పీఆర్సీపై ప్రకటన చేశారు. త్వరలోనే ప్రమోషన్ల పక్రియ చేపట్టి.. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామన్నారు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్, హోంగార్డులకు, వీఆర్ఏ, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలకు కూడా పీఆర్సీ వర్తిస్తుందని సీఎం ప్రకటించారు.

తెలంగాణ రాష్ట్ర సాధనలో స్ఫూర్తిమంతమైన భూమిక పోషించిన ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు స్వరాష్ట్ర అభివృద్ధిలోనూ అంతే నిబద్ధతతో పాలుపంచుకుం టున్నారని కెసిఆర్ తెలిపారు. వీరందరి సహకారంతో ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి పథకాల ఫలాలు ప్రజలకు విజయవంతంగా అందుతున్నాయి. ఉద్యోగులతో ప్రభుత్వానికున్న అవినాభావ సంబంధంరీత్యా తెలంగాణ ప్రభుత్వం ఎంప్లాయీస్ ఫ్రెండ్లీ ప్రభుత్వంగా వ్యవహరిస్తున్నది.

ఉద్యోగులందరి హక్కులను గౌరవిస్తున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే ఉద్యమంలో ఉద్యోగులు పోషించిన పాత్రను అభినందిస్తూ తెలంగాణ ప్రభుత్వం స్పెషల్ ఇంక్రిమెంటును ప్రకటించింది. 2014లో పదవ వేతన సవరణ చేస్తూ 43శాతం అత్యధిక ఫిట్ మెంటును ప్రకటించింది. రాష్ట్రంలోని ఉద్యోగులందరి పట్ల తనకున్న అభిమానాన్ని తెలంగాణ ప్రభుత్వం ఘనంగా చాటుకున్నది. కరోనా విపత్తు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కుదిపేసింది. అనూహ్యంగా ఏర్పడిన ఆర్థిక లోటు వల్ల 11వ వేతన సవరణ కొంత ఆలస్యమైంది. ఆర్థిక వ్యవస్థ ఇపుడిపుడే తేరుకుం టున్న నేటి సందర్భంలో రాష్ట్రంలోని అందరు ఉద్యోగ, ఉపాధ్యాయులకు వర్తించే విధంగా మెరుగైన రీతిలో 11వ వేతన సవరణ చేస్తున్నామని కెసిఆర్ తెలిపారు. వేతన సవరణ అంటే కేవలం ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే చేసే పద్ధతిని గత ప్రభుత్వాలు అవలంబించాయి. తెలంగాణ ప్రభుత్వం గతంలో ప్రభుత్వ ఉద్యోగులకు వేతన సవరణ చేస్తూనే, క్షేత్రస్థాయిలో సేవలందిస్తున్న ఇతర చిరుద్యోగుల అవసరాలను, స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని, మానవీయ కోణంలో వారి వేతనాలను కూడా పెంచింది. ఈసారి కూడా రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు వేతన సవరణ చేస్తూ, ప్రభుత్వ యంత్రాంగం లో భాగమై పనిచేస్తున్న ఇతర కాంట్రాక్టు ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, హోంగార్డులు, అంగన్ వాడీలు, ఆశ వర్కర్లు, సెర్ప్ ఉద్యోగులు, విద్యా వాలంటీర్లు, కేజీబీవీ, నర్సుశిక్షా అభియాన్ ఉద్యోగులు, వీ.ఆర్.ఏలు, వీ.ఏ.ఓలు, గ్రాంట్ ఇన్ ఎయిడ్, వర్కు చార్జ్డ్, డెయిలీ వేజ్ తదితర ఉద్యోగులందరికీ వెరసి రాష్ట్రంలోని 9,17,797 మంది ఉద్యోగులకు వేతనాల పెంపుదల వర్తింపజేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని వెల్లడించారు. రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో సంప్రదింపులు జరిపిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులు కోరిన విధంగానే ప్రభుత్వం ప్రమోషన్ల పక్రియను చేపట్టింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 80శాతం ఉద్యోగుల ప్రమోషన్ల పక్రియ పూర్తయింది.

మిగతా అర్హులైన ఉద్యోగులతోపాటు, అర్హులైన ఉపాధ్యాయులకు సంబంధించిన ప్రమోషన్ల పక్రియను ప్రభుత్వం సత్వరమే ప్రారంభిస్తుంది. ఈ పక్రియ పూర్తయ్యాక రాష్ట్రంలోని 100శాతం అర్హులైన ఉద్యోగులందరు ప్రమోషన్లు పొందుతారు. ప్రమోషన్ల తర్వాత ఏర్పడే ఖాళీలను భర్తీ చేసే పక్రియను కూడా ప్రభుత్వం త్వరలోనే ప్రారంభిస్తుంది. పీ.ఆర్.సి. కమిటీ సూచనల మేరకు ఎంప్లాయీస్ హెల్త్ స్కీం (ఈ.హెచ్.ఎస్) నూతన విధివిధానాలను నిర్ణయించేందుకు ఉద్యోగ సంఘాలు, ప్రభుత్వ అధికారుల భాగస్వామ్యంతో స్టీరింగ్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. ఉద్యోగ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ 15శాతం ఇచ్చే అదనపు పెన్షన్‌కు ఉన్న వయో పరిమితిని 75 ఏళ్ల నుండి 70 ఏళ్లకు తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గతంలోని ఉమ్మడి జిల్లాల సీనియారిటీ ప్రాతిపదికన యాజమాన్యాల వారీగా అర్హులైన ఉపాధ్యాయు లందరికీ ప్రమోషన్లు, బదిలీల పక్రియను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రాథమిక పాఠశాలల్లో ప్రస్తుతం పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులతోపాటు, ఆ సంఖ్య పది వేలకు చేరే విధంగా అదనపు ప్రధానోపాధ్యాయ (స్కూల్ అసిస్టెంట్ల సమానస్థాయి) పోస్టులను మంజూరు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. చేర్యాల జిల్లాల్లో పనిచేస్తున్న భార్యాభర్తలైన ఉద్యోగ, ఉపాధ్యాయులు ఒకే జిల్లాలో పనిచేయడానికి వీలుగా అంతర్ జిల్లా బదిలీల పక్రియను ప్రభుత్వం వెంటనే ప్రారంభిస్తుంది.

తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఉపాధ్యాయులు వారి రాష్ట్రానికి తిరిగి వెళ్లేందుకు ప్రభుత్వం అనుమతి ఇస్తుంది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేస్తామని కూడా కెసిఆర్ ప్రకటించారు. కేజీబీవీల్లో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. విధి నిర్వహణలో మరణించిన పీ.పీ.ఎస్.(కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం) ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఫ్యామిలీ పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని ప్రభుత్వం నిర్ణయించిం దన్నారు. దేశవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక మాంద్యంతోపాటు, కరోనా విపత్తు విరుచుకు పడటంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన ఒడిదుడుకులకు లోనైంది. కరోనా ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల ఆర్థిక వ్యవస్థలను కుప్పకూల్చింది. కేంద్రప్రభుత్వం విధించిన లాక్‌డౌన్ తో రాష్ట్రంలో ప్రజాజీవనం స్తంభించడంతో పాటు, ఆర్థిక కార్యకలాపాలు కూడా స్తంభించిపోయాయి. కరోనా వల్ల రాబడి తగ్గి, రాష్ట్రం తీవ్రమైన ఆర్థిక లోటులో కూరుకుపోయింది. రాష్ట్రం ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పటికీ ప్రభుత్వానికి ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల ఉన్న ప్రత్యేక అభిమానంతో పి.ఆర్.సి.కి సంబంధించి 12 నెలల బకాయిలను చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ బకాయిలను రిటైర్మెంట్ బెనిఫిట్స్ తోపాటు, కలిపి పొందే విధంగా అవకాశం కల్పించబడుతుంది. ఇకపోతే ఉద్యోగ, ఉపాధ్యాయుల రిటైర్మెంట్ గ్రాట్యుటీని 12 లక్షల నుంచి 16 లక్షలకు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీకి కట్టుబడి, రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల రిటైర్మెంట్ వయో పరిమితిని 61 సంవత్సరాలకు పెంచుతున్నామని సంతోషంగా ప్రకటిస్తున్నాను. అనుభవజ్ఞులైన ఉద్యోగుల సేవలు వినియోగించుకోవాలనే లక్ష్యంతో ఈ వయో పరిమితి పెంపును ప్రకటిస్తున్నాం.

ఈ నిర్ణయం తక్షణం అమల్లోకి వస్తుంది. రాష్ట్రం లోని ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ 30 శాతం ఫిట్ మెంట్ ప్రకటిస్తున్నామనే శుభవార్తను తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. ఈ ఉత్తర్వులు ఏప్రిల్ 1, 2021 నుండి అమల్లోకి వస్తాయి. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం అనుసరించిన విశాల దృక్పథానికి అనుగుణంగా ప్రతిస్పందించి ఉద్యోగులు కూడా విధి నిర్వహణలో మరింత అంకిత భావంతో నిమగ్నులవుతారని, ప్రజా సేవలో ఏ లోటు రాకుండా పూర్తి నిబద్ధతతో పనిచేస్తారని ప్రభుత్వం ఆశిస్తున్నదని సిఎం కెసిఆర్ ప్రకటించారు. ఈ ప్రకటన తరవాత వెంటనే మంత్రి శ్రీనివాస్ గౌడ్ అక్కడే సిఎం కెసిఆర్‌ను అభినందించారు. పిఆర్సీ ప్రకటనతో ఆనందం వ్యక్తం చేశారు. ఉద్యోగ సంఘాల నాయకుల మమత, మామిళ్ల రాజేందర్ కూడా హర్షం ప్రకటించారు. కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

కెసిఆర్ కిట్‌తో పెరిగిన సాధారణ ప్రసవాలు

ప్రభుత్వ దవాఖానాలపై ప్రజల్లో పెరిగిన భరోసా
ఉద్యోగులకు మరింత మెరుగ్గా ఆరోగ్య పథకం
శాసనసభ ప్రశ్నోత్తరాల్లో మంత్రి ఈటెల సమాధానం

హైదరాబాద్,మార్చి22(ఆర్ఎన్ఎ): కేసీఆర్ కిట్ పథకం ద్వారా ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాలు పెరిగాయని, దవాఖానాలపై భరోసా పెరిగిందని వైద్యారోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. ప్రభుత్వ దవాఖానాల ముఖ్చిత్రం మారిందన్నారు. ప్రూతి అయిన మహిళలకు కెసిఆర్ కిట్ ఎంతగానో ఉపయుక్తంగా మారిందన్నారు. కెటిఆర్ కిట్ కింద లబ్దిదారుల వివరాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు వైద్యారోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ సమాధానం ఇచ్చారు. కేసీఆర్ కిట్ పథకం వచ్చిన తర్వాత 50 శాతానికి పైగా సాధారణ ప్రసవాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ పథకం కింద ఇప్పటి వరకు 11,91,275 మంది మహిళలు లబ్ధి పొందారని తెలిపారు. 2016-17లో 2,09,130 మంది, 2017-18లో 2,59,335 మంది, 2018-19లో 2,77,383 మంది, 2019-20లో 2,87,844 మంది, 2020-21(ఫిబ్రవరి) వరకు 2,58,341 మంది లబ్ధి పొందారని పేర్కొన్నారు. ఈ పథకం కోసం 2017-18లో రూ. 246.38 కోట్లు, 2018-19లో రూ. 273.83 కోట్లు, 2019-20లో రూ. 392.04 కోట్లు, 2020-21(ఫిబ్రవరి) వరకు రూ. 263.65 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి స్పష్టం చేశారు. ఈ పథకం అమల్లోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో ప్రభుత్వానికి ఎంతో ఆదరణ లభించిందన్నారు. అమ్మ ఒడి వాహనాలను పెంచే ప్రయత్నం చేస్తామన్నారు. గర్భిణి స్త్రీలకు మంచి ఆరోగ్యం కోసం అంగన్‌వాడీల నుంచి పోషకాహారం అందిస్తున్నామని మంత్రి ఈటల రాజేందర్ చెప్పారు. ఇదిలావుంటే శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా ఉద్యోగుల ఆరోగ్య పథకం(ఈహెచ్ఎస్)పై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి ఈటల రాజేందర్ సమాధానం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులకు, వారి కుటుంబాల సభ్యులకు మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని మంత్రి తెలిపారు. దీని కింద రూ. 350 కోట్లు ఖర్చు పెట్టడం జరుగుతుందన్నారు. ఈ స్కీం కింద ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, జర్నలిస్టులు కలిపి.. మొత్తం 12 లక్షల 4 వేల 654 మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. ఓపీ, ఐపీ కేసుల సంఖ్య పెరుగుతుంది. వెల్‌నెస్ సెంటర్ల ద్వారా ఉద్యోగులు, జర్నలిస్టులు, రిటైర్డ్ ఉద్యోగులకు వైద్య సదుపాయాలు అందుతున్నాయని తెలిపారు. బకాయిల విషయంలో ప్రభుత్వం ప్రతి క్వార్టర్‌కు ఒకసారి చెల్లింపులు జరుగుతున్నాయి. ఈహెచ్ఎస్ కింద రూ. 37 కోట్లు ఉన్నాయి. వీటిని ఎప్పటికప్పుడు చెల్లించే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి ఈటల రాజేందర్ చెప్పారు.

రాష్ట్రంలో కొత్తగా మరో 337 కరోనా కేసులు

హైదరాబాద్,మార్చి22(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో కొత్తగా మరో 337 కరోనా కేసులు నమోదయ్యాయి. కొత్తగా 181 మంది బాధితులు వైరస్ బారినుంచి కోలుకోగా, మరో ఇద్దరు మరణించారు. దీంతో రాష్ట్రంలో మొత్తం కేసుల సంఖ్య 3,03,455కు చేరాయి. ఇందులో 2,98,826 మంది కోలుకోగా, 1671 మంది మరణించారు. ప్రస్తుతం 2958 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. ఇందులో 1226 మంది బాధితులు హోం ఐసోలేషన్‌లో ఉన్నారు. కొత్తగా నమోదైన కేసుల్లో జీహెచ్ఎంసీ పరిధిలో 91 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. రాష్ట్రంలో నిన్న 37,079 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. దీంతో మొత్తం కరోనా పరీక్షలు 96,50,662కు చేరాయి. కాగా, రాష్ట్రంలో కరోనా మరణాల రేటు 0.55 శాతం, రికవరీ రేటు 98.52 శాతంగా ఉన్నదని వైద్య, ఆరోగ్య శాఖ వెల్లడించింది.

దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్లు

ఆసరా పెన్షన్ల కింద 11 వేల 724 కోట్ల 70 లక్షలు ఖర్చు
కేంద్రం వాటా కేవలం 210 కోట్లు మాత్రమే
అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో మంత్రి ఎర్రబెల్లి వెల్లడి
కొత్త పెన్షన్లు రావడం లేదున్న అధికార పార్టీ ఎమ్మెల్యే బొల్లం యాదవ్

హైదరాబాద్,మార్చి22(ఆర్ఎన్ఎ): ఆసరా పెన్షన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 11 వేల 724 కోట్ల 70 లక్షలు ఖర్చు చేస్తోందని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్పష్టం చేశారు. పెన్షన్ల విషయంలో గతంలో ఎప్పుడూ లేనంతగా సిఎం కెసిఆర్ కేటాయింపులు చేశారని అన్నారు. అయితే ఇందులో కేంద్రం ఇచ్చే వాటా కేవలం సంవత్సరానికి రూ. 210 కోట్లు మాత్రమే అని అన్నారు. ఈ డబ్బును 6 లక్షల మందికే ఇస్తున్నారు. 39 లక్షల 36 వేల 521 మందికి రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పెన్షన్లు ఇస్తుందన్నారు. ఆసరా పెన్షన్ పథకం కింద లబ్ధి పొందుతున్న వారి వివరాలు, ఖర్చుపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో ఆసరా పెన్షన్ పథకం కింద 39,36,521 మంది ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు. వృద్ధాప్ప పెన్షన్ కింద 13,19,300ల మంది, వితంతువులు 14,43,648, వికలాంగులు 4,89,648, నేత కార్మికులు 37,342, కల్లుగీత కార్మికులు 62,942, హెచ్ఐవీ రోగులు 28,582, మలేరియా వ్యాధిగ్రస్తులు 14,410, బీడీ కార్మికులు 4,08,621, ఒంటరి మహిళలు 1,32,298ల మంది లబ్ధి పొందుతున్నారని మంత్రి స్పష్టం చేశారు. ఈ పథకానికి సంవత్సరానికి రూ. 11 వేల 724 కోట్ల 70 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పేద వర్గాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి పథకం అమలు కావడం లేదన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, చేనేత కార్మికులతో పాటు మిగతా వారందరికీ ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. ఉమ్మడి ఏపీలో ఈ స్కీం కొద్ది మందికే పరిమితమై ఉండేదని గుర్తు చేశారు. ఇప్పుడు ఒంటరి మహిళలకు కూడా ఆసరా పెన్షన్లు ఇస్తున్నామని తెలిపారు. 57 ఏండ్ల వారికి పెన్షన్ ఇచ్చే అంశం.. కరోనా కారణంగా ఆలస్యమైందన్నారు. త్వరలోనే దీనిపై విధివిధానాలు ప్రకటిస్తామన్నారు. ఆసరా పెన్షన్లు ఇస్తున్న తర్వాత చాలా వరకు వృద్ధులకు గౌరవం లభించిందన్నారు. ఇది కేసీఆర్ వల్లే సాధ్యమైందన్నారు. వికలాంగులను, ఒంటరి మహిళలను గౌరవించింది సీఎం కేసీఆర్ ప్రభుత్వమే అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆసరా ఫించన్ల మంజూరుపై ప్రభుత్వాన్ని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రశ్నించారు. గత రెండు సంవత్సరాలుగా కొత్త ఆసరా ఫించన్లు ఇవ్వడం లేదంటూ సభలో ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ అసహనం వ్యక్తం చేశారు. కుటుంబంలో పెన్షన్ వస్తున్న వ్యక్తి చనిపోతే, అదే కుటుంబంలో అర్హత కలిగిన మరో వ్యక్తికి పెన్షన్ బదలాయింపు జరగడం లేదని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే బొల్లం ప్రశ్నించారు. దీనికి సంబంధిత శాఖా మంత్రి ఎర్రబెల్లి సమాధానమిచ్చారు. కరోనా కారణంగానే కొత్త పెన్షన్‌లు ఇవ్వడం లేదంటూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వివరణ ఇచ్చారు.

చరిత్రలో నేటినిజం

తెలంగాణ జిమ్నాస్టిక్స్ సంఘం అధ్యక్షుడిగా రఘునందన్‌రావు

హైదరాబాద్,మార్చి22(ఆర్ఎన్ఎ): తెలంగాణ రాష్ట్ర జిమ్నాస్టిక్స్ సంఘం నూతన అధ్యక్షుడిగా దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఎన్నికయ్యారు. ఆదివారం ఫతేమైదాన్ క్లబ్‌లో తొలుత జిమ్నాస్టిక్స్ సంఘం వార్షిక సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి అనంతరం నూతన కార్యవర్గం సభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎమ్మెల్యే రఘునందన్‌రావు, ప్రధాన కార్యదర్శిగా సోమేశ్వర్ సహా నూతన కార్యవర్గం సభ్యులను ఏకగ్రీవంగా ఎనుకున్నారు. కోశాధికారిగా వై. రవీందర్, ఉపాధ్యక్షులుగా ఎం.బాల్‌రాజ్, ఆనంద్ మిశ్రా కుల్దీప్‌సింగ్ నియమితులయ్యారు. ఈ ఎన్నికలకు శాట్స్ నుంచి పరిశీలకుడిగా రవీందర్ హాజరయ్యారు. కాగా.. ఇటీవలే రఘునందన్‌రావు దుబ్బాక ఎమ్మెల్యే విజయం సాధించారు.

పంజాబ్‌లోనూ ఉచిత విద్యుత్, నీటి పథకం

అధికారమే ధ్యేయంగా
ఆమ్ ఆద్మీ ఎర

న్యూఢిల్లీ,మార్చి22(ఆర్ఎన్ఎ): ఆమ్ ఆద్మీ పార్టీ పంజాబ్‌లోనూ ఉచిత విద్యుత్, నీరు హామీని గుప్పించింది. రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ ఇప్పటినుంచే పంజాబ్‌లో పాగా వేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఢిల్లీలో ఉచిత విద్యుత్ అందించి, విజయం సాధించిన ఆమ్ ఆద్మీ పార్టీ ఇదే ఉచితాన్ని పంజాబ్‌లోనూ అమలు చేయాలని భావిస్తోంది. మరోవైపు సాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతులు చేస్తున్న ఆందోళనకు కూడా 'ఆప్' మద్దతు పలుకుతూ, పంజాబ్ రైతులకు అండగా నిలిచింది.

'ఆప్' జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కిసాన్ మహాసమ్మేళన్‌లో మాట్లాడుతూ పంజాబ్... వీరుల జన్మస్థలమని, అటువంటివారిని స్మరించుకోవాలని అన్నారు. దేశంలో ఎక్కడ అన్యాయం జరిగినా దానికి వ్యతిరేకంగా ముందుగా పంజాబ్ తన గొంతు వినిపిస్తుందన్నారు. పంజాబ్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ ఏర్పడితే ఢిల్లీలో మాదిరిగానే ఉచితంగా విద్యుత్, నీరు అందిస్తామన్నారు. మోదీ ప్రభుత్వం పార్లమెంట్‌లో వ్యవసాయ బిల్లులు ప్రవేశపెట్టి ముఖ్యమంత్రి అధికారాలను కూడా లాక్కున్నదని ఆరోపించారు. ఢిల్లీలో నిరసన ప్రదర్శనలు చేస్తున్న రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి ఎటువంటి హాని కలుగకుండా చూస్తామని సీఎం కేజ్రీవాల్ హామీ ఇచ్చారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పెరుగుతున్న సంఖ్య

కొత్త కాలేజీల ఏర్పాటు ప్రభుత్వ పరిశీలనలో ఉంది
అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి

హైదరాబాద్,మార్చి22(ఆర్ఎన్ఎ) ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఏటేటా విద్యార్థుల సంఖ్య పెరుగుతుం దని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. రాష్ట్రంలోని 445 మండలాల్లో విద్యాశాఖతో పాటు వివిధ సంక్షేమ శాఖలతో కలుపుకుని 1201 జూనియర్ కాలేజీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం 404 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, 38 ఎయిడెడ్ కాలేజీలు విద్యాశాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. కేజీబీవీ, మోడల్ స్కూళ్లతో పాటు వివిధ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో మరో 759 జూనియర్ కాలేజీల నిర్వహణ కొనసాగుతోందని చెప్పారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల స్థాపనపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం

సెకండ్‌వేవ్ గుణపాఠాలు నేర్వాలి

నేటినిజం
మంగళవారం 23-3-2021

కరోనా అనుభవాలతో మరోమారు మన సంప్రదాయాలు మంచివనే అభిప్రాయం, ప్రచారం సాగింది. ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన అలవాట్లు చేసుకోవాలని గుర్తు చేసింది. ప్రధానంగా పరిశుభ్రత, పచ్చదనం, బలవర్ధక ఆహారం వంటివి ఇందులో ఉన్నాయి. కానీ కరోనా సెకండ్ వేవ్ చూస్తుంటే మళ్లీ మనం వెనక్కి వెళ్లామా అన్న భయం కలుగుతోంది. ఎందుకు మన అనుభవాలను గుర్తు చేసుకోవడం లేదన్న భయం కలుగుతోంది. ప్రజలు విచ్చలవిడిగా తిరుగుతున్నారన్న అభిప్రాయం ఉంది. ఆ కారణంగానే మళ్లీమళ్లీ కరోనా ముందు జాగ్రత్తలపై ప్రచారాలు చేయాల్సిన అవసరం వచ్చింది. భారతీయ సంస్కృతి, సంప్రదా యాలు పరిశుభ్రత,స్వచ్ఛత ఆధారంగా ఉంటాయి. పండగలు, పబ్బాలు, ఆచారాలు అన్నీ కూడా ఆరోగ్య సూత్రాలతో ఇమిడి ఉన్నాయి. ఇవన్నీ మరచిన మనం కరోనా రావడంతో మళ్లీ పాత ఆచారాల వైపు మళ్లాం. కానీ ఏడాది కాలంగా ఎంతో ఓపికగా పాటించిన ఆచార వ్యవహారాలను మళ్లీ తుంగలో తొక్కామన్న భావన కలుగుతోంది. ప్రజలు విచ్చలవిడిగా మళ్లీ తిరుగుతున్నాం. నిజానికి మనమంతా నిత్యం ఆచరించదగ్గ అలవాట్లను భారతీయ సంస్కృతిలో మన పూర్వీకులు ఆచరించి చూపారు. వాటి ఫలితం మనం కరోనా కారణంగా ఆచరించి, మంచి ఫలితాలు సాధించాం. కానీ అంతలోనే కరోనా పీడ విరగడ అయ్యిందన్న భ్రమలో విచ్చలవిడితనం అలవర్చుకున్నాం. వీటిని చులకన చేసి ఇష్టం వచ్చినట్లుగా విచ్చలవిడిగా వ్యవహరించడం వల్లనే అదుపు చేయలేని అంటురోగాలు పుట్టుకు వస్తున్నాయి. కరోనా నేపథ్యంలో కొన్ని మౌళిక ప్రశ్నలు లేవనెత్తుతున్న తీరు ఆలోచించేవిగా, చర్చనీయాంశంగా ఉన్నాయి. ప్రజలను పారిశుద్యం వైపు మళ్లించడం ముఖ్యం. ఈ మంచి అలవాట్లపై మరోమారు దేశవ్యాప్తంగా చర్చ సాగాలి. కరోనా సెకండ్‌వేవ్ ఎందుకు వస్తుందో గమనించి వాటికి విరుగుడుగా మళ్లీ మంచి అలవాట్లవైపు ప్రజలను మళ్లించక పోతే ఇప్పుడు పలు రాష్ట్రాల్లో కరోనా కారణంగా ప్రజలు పడుతున్న అవస్థలను గమనించాలి. ఇకపోతే మౌళిక వసతులు కూడా గ్రామాలకు ముఖ్యమే. దేశంలో ప్రధానంగా నేటికీ వేలాది గ్రామాలకు కరెంట్ రోడ్డు సౌకర్యాలు లేవు. స్కూళ్లు, విద్యాసౌకర్యాలు లేవు. ఇన్నేళ్లయినా ఎందుకు వీటిపై దృష్టి పెట్టలేదన్న విషయాన్ని ప్రశ్నించుకోవాలి. చదవుతోపాటు సంస్కారం నేర్పే బాధ్యతను విద్యారంగం విస్మరిస్తోంది. ప్రకృతిని విధ్వంసం చేసే చర్యల కారణంగానే అనేక ఉత్పాతాలను ఎదుర్కొంటున్నారు. రకరకాల వ్యాధుల ను కొనితెచ్చుకుంటున్నాం. ఉప్పెనలు, భూకంపాలు, కార్చిచ్చులు, ఇవన్ని ఉపద్రవాలే. మనిషి చేసే తప్పిదాలకు ప్రకృతి తనకు తాను మార్చుకునే క్రమంలో ఇలాంటి భయంకర వ్యాధులను ఉద్భవించడం చూస్తున్నాం. ఎయిడ్స్ లాంటి వ్యాధులు విపరీత పరిణామాలకు నిదర్శనంగా చూడాలి. కరోనా రాకపోయి వుంటే మన ఆచారా వ్యవహారాలను గుర్తు చేసుకునే వారం కాదు. ఇంకా పిజ్జాలు, బర్గర్‌లు తింటూ అపరిశుభ్ర వాతావరణమే మన ఆలయంగా జీవించే వాళ్లం. ఇష్టం వచ్చినట్లుగా అవసరం ఉన్నా లేకున్నా రోడ్లపై పడి ఉరుకులు పరుగులు పెడుతున్నారు. మాస్కుఉల ధరించకపోవడం, శానిటైజర్స్ వాడకపోవడం వంటివి మళ్లీ మొదలయ్యాయి. ఏ విపత్తు ఊరికేరాదు.. అది మనిషి మేధస్సుకి అందలేదంటే, కచ్చితంగా అది మనిషి మంచికోసం జరగడానికని అర్థం చేసుకోవాలి. తినడానికైనా.. దేనికైనా ఓ పద్ధతిఉంటుంది. ఏదిపడితే అది తింటే ఏం జరుగుతుందో కరోనా నిరూపించింది. ప్రకృతిలో బ్యాలన్స్ తప్పితే ప్రకృతి ప్రకోపిస్తుంది. ఈ చర్యను సైన్స్ వైరస్ అంది. భారతీయ సమజాం ప్రకృతి ధర్మం అంటుంది.ఏదిఏమైనా ప్రకృతికి విరుద్ధంగా నడుచుకుంటే ఉపద్రవం తప్పదన్న హెచ్చరికలు అప్పుడప్పుడూ ఇలా వస్తుంటాయి. ఒక సూక్ష్మ జీవి, కంటికి కనపడదు. దాన్ని చూసిన వాళ్ళెవరూ లేరు. అయినా ఇలా ప్రతి ఒక్కరూ దాంతో యుద్ధం చేస్తున్నారు. బతుకుని కోల్పోతున్నారు. నిశ్శబ్దంగా అన్నీ కుప్పకూలి పోతున్నాయి. ఇదేదో చిన్న విషయం అనుకున్నా ప్రపంచం యాత్తూ ఒక పెద్ద యుద్ధమే చేస్తోంది. వ్యాక్సిన్ వచ్చినా ఇంకా అది పూర్తిస్థాయిలో పనిచేయడం లేదు. దీనికి మందు ముందు జాగ్రత్తలే అని పదేపదే వైద్యులు హెచ్చరిస్తున్నా మనం ఖాతరు చేచడం లేదు. ఈ విషపు గాలి మనుషుల్ని ఆర్థికంగా నరికేయడం ప్రారంభించింది. ఇలా ఎంతకాలం అన్నదానికి ఇప్పుడే సమాధానం లేదు. అయితే మనం పాటించే ఆచారవ్యవహారాలకు అనుగుణంగా, మనం తీసుకునే జాగ్రత్తలను బట్టి ఇది ఆధారపడి ఉంటుంది. ప్రజల నుంచి ప్రజలకు వేగంగా విస్తరించకుండా కట్టడి చేసుకోగలిగితే మంచిది. ఆరోగ్య సూత్రానలు పాటించి వైరస్ వ్యాప్తిని అడ్డుకోవడమే తక్షణ మందు. గూడు ఎక్కడ కట్టుకోవాలో తెలియక, పిచ్చిదానిలా తిరిగే ఒక పిచ్చుకకి కూడా ఈ భూమ్మీ ద హక్కుంది. దానికి రియల్ ఎస్టేట్ తెలియకపోవచ్చు. మనం రోడ్ల కోసం చెట్లు నరుకుతున్నప్పుడు వేలాది పక్షి పిల్లలు గొంతు ఎండేలా ఏడ్చి చచ్చిపోయి ఉంటాయి. ఈ మౌళిక ప్రశ్నల ఆధారంగా మన జీవనం సాగాలి. మనదేశంలో చాలా వనరులు ఉన్నా ఇతంరవకు వాటిని సక్రమంగా వాడుకోలేదుతనంతటి వాడు లేడు అనుకున్నప్పుడు, మనిషికి తానేంటో ప్రకృతి చూపిస్తూ ఉంటుంది. మనం బాగుండాలి, కానీ మనం మాత్రమే బాగుండాలి అంటే ప్రకృతి ఒప్పుకోదు. దేశం స్వయం సమృద్ధి సాధించే దిశగా చర్యలు తీసుకోక పోవడం వల్ల కరోనా లాంటి సమస్యలు రాగానే అతలాకుతలం అవుతున్నాం. తట్టుకుని నిలబడగలిగే ఆర్థిక స్థోమత లేకుండా పోతోంది. ఎందుకిలా అన్నది ఆలోచన చేయాలి. అందుకే వైద్యుల సూచనలు పాటించాలి. ఆచార వ్యవహారాలను గౌరవించాలి. కరోనాతో గుణపాఠాలు నేర్వాలి. అప్పుడే మనం మనంగా బతకగలం అని గుర్తించాలి.

కందుల కొనుగోళ్లలో చేతివాటం

-రైతులకు బురిడీ కొట్టిస్తున్న దళారులు

జడ్చర్ల,మార్చి 22(ఆర్ఎన్ఎ): ధనార్జనే ధ్యేయంగా బాదేపల్లి పత్తి మార్కెట్‌లోని కందుల కొనుగోలు కేంద్రాన్ని దళారులు వినియోగించుకుంటున్నారు. ఒక్కో రైతు పేరుతో గరిష్ఠం గా 25క్వింటాళ్ల కందులను విక్రయిస్తున్నారు. అందుకు గాను కేంద్రం నిర్వాహకులు క్వింటాలుకు రూ.300 నుంచి రూ.500 వరకు వసూలు చేస్తున్నారు. కేంద్రానికి వచ్చిన రైతుల వివరాలను నమోదు చేసే రిజిష్టర్‌ల నిర్వహణలోనూ అక్రమాలు ఉన్నాయన్న ఆరోనణలు ఉన్నాయి. పత్తి మార్కెట్‌లోని కందుల కొనుగోలు కేం ద్రంలో జడ్చర్ల మండలంతోపాటు తిమ్మాజిపేట, మిడ్జి ల్, ఊర్కొండ, నవాబ్‌పేట, భూత్పుర్, బాలానగర్, రాజాపూర్ తదితర మండలాల నుంచి రైతులు వస్తున్నారు. రైతులతోపాటు దళారులు సైతం ఈ కేంద్రాన్ని ఆశ్రయిస్తున్నారు. కేంద్రంలోని నిర్వాహకులతో కుమ్మక్కైన దళారులు, రైతుల పేరుతో కందులను విక్రయిస్తున్నారు. కందులు కొనుగోలు చేయడానికి క్వింటాలుకు రూ.300 నుంచి రూ.500 వరకు ముట్ట చెబుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొనుగోలు కేంద్రానికి రైతులు తెచ్చిన కందులను బాదేపల్లి పీఏసీఎస్ అధికారితోపాటు వ్యవసాయశాఖ అధికారి పరిశీలించాలి. కందులను తెచ్చిన రైతు తన పొలంలోనే పండించినట్లుగా సంబంధిత వీఆర్వో, ఏఈ ఓ జారీ చేసిన ధ్రువీకరణ పత్రాన్ని వెంట తీసుకువస్తున్నారు. కొన్ని సందర్భాలలో ఏఈఓకు బదులుగా మండల వ్యవసాయశాఖ అధికారి ధ్రువీకరిస్తున్నారు. కందుల కొనుగోలు కేంద్రంలో రిజిస్టర్ నమోదులో పలు అనుమానాలు వెలువడుతున్నాయి.

జోరుగా కరోనా నిరోధక చర్యలు

-అధికారుల పర్యవేక్షణలో పారిశుధ్య పనులు

మహబూబ్‌నగర్,మార్చి 22(ఆర్ఎన్ఎ): పాలమూరు ఉమ్మడి జిల్లాలోని మునిసిపాలిటీల్లో కరోనా వైరస్ నిరోధానికి చేపట్టాల్సిన నిరోధక చర్యలు జోరుగా సాగుతున్నాయి. అధికారులు కూడా కలెక్టరల్ ఆదేశాల మేరకు రంగంలోకి దిగారు. సెకండ్ వేవ్ ప్రమాద ప్రచారంతో అప్రమత్తం అయ్యారు. కీలకమైన శానిటైజేషన్ అమలులో మాత్రం మునిసిపాలిటీలు వెనుకబడ్డాయి. మళ్లీ హెచ్చరికలు వస్తున్నా హోటళ్లు, తోపుడు బండ్ల వద్ద పూర్తిస్థాయి శానిటైజేషన్ చర్యలు చేపట్టడం లేదు. పబ్లిక్ టాయిలెట్ల వద్ద ఎప్పట్లాగే వాటర్, డెట్టాల్ ఉంచుతున్నారు. జడ్చర్ల మునిసిపాలిటీలో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా ఉన్నది. స్వచ్ఛందంగా పౌరులే ఇక్కడ మున్సిపాలిటీలో చేతులు శుభ్రం చేసుకునేందుకు అవసరమైన శానిటైజేషన్ కిటిని అందించడం గమనార్హం. మురికి కాల్వలు శుభ్రంచేసిన వెంటనే బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నారు. ఇక్కడ పబ్లిక్ టాయిలెట్లు లేకపోవడంతో చౌరస్తాలో ఎక్కడికక్కడ బహిరంగ మూత్ర విసర్జన చేస్తున్నారు. కర్ణాటకకు సరిహద్దుగా ఉండి, అక్కడి నుంచి నిత్యం రాకపోకలు, సంబంధాలు నడిపే నారాయణపేట, మక్తల్, కోస్గి మునిసిపాలిటీలలో వైరస్‌పై అప్రమత్తత కరువైంది. దుకాణాలు, తోపుడుబండ్ల వద్ద శానిటైజేషన్ చర్యలేవీ చేపట్టలేదు. మక్తల్, కోస్గి మున్సిపాల్టీల్లో సైతం ఇదే పరిస్థితి ఏర్పడింది. ఈ మూడు మునిసిపాలిటీలకు కర్ణాటక నుంచి నిత్యం రాకపోకలు సాగే విషయాన్ని కనీసం పరిగణనలోకి తీసుకోకుండా వ్యవహరిచండం గమనార్హం. వనపర్తి జిల్లాలోని వనపర్తి, ఆత్మకూరు, కొత్తకోట మునిసిపాలిటీల్లో కరోనా నిరోధక చర్యలు అమలవుతున్నాయి. ఇక్కడ పారిశుధ్య కార్మికులకు మాసులు ఇవ్వడంతో పాటు, డ్రెయినేజీలు శుభ్రంచేసిన వెంటనే బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నారు. పట్టణంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

వలసల నిరోధానికి ఉపాధి చేపట్టాలి

అనంతపురం,మార్చి22(ఆర్ఎన్ఎ): స్థానికంగా ఉపాధిలేక కూలీలు పొరుగు రాష్ట్రాలకు వలస వెళుతున్నారని సిపిఐ నేత జగదీశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా భయాలు లెక్క చేయకుండా విఇధ ప్రాంతాలకు ఉపాధిని వెతుక్కునే పనిలో పడ్డారని అన్నారు. వారికి ఉపాధి కల్పించి ఆదుకోవాలన్నారు.

జిల్లాలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే పరిశ్రమలను నెలకొల్పాలన్నారు. రాయలసీమ వెనుకబాటు తనం, కరవు పరిస్థితులపై చర్చ జరపాలని డిమాండ్ చేశారు. జిల్లాలో నిర్వహించిన పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పోలవరం ప్రాజెక్టుపై విభజన చట్టంలో స్పష్టంగా ఉందన్నారు. తంలోనే పోలవరం ప్రాజెక్టును కేంద్రం జాతీయ ప్రాజెక్ట్‌గా గుర్తించిందన్నారు. పాలకులు ఇప్పుడేదో సాధించినట్టు గొప్పలు చెప్పుకుంటున్నారు. సీమ ప్రాంతాల్లో వరుస కరవు నెలకొనటంతో దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎకరాల కొద్దీ భూమి ఉన్నా సాగు చేయలేని దుస్థితిలో ఉన్నారని గుర్తుచేశారు. సీమ ప్రాంతాల్లో నెలకొన్న వెనుకబాటుతనాన్ని నివారించి అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించకపోవటం దారుణమన్నారు.

అంబానీ కేసును పక్కదోవ పట్టించేందుకే ఆ ఆరోపణలు : శరద్ పవార్

ముంబై, మార్చి22: మహారాష్ట్ర హోంమంత్రి అనిల్ దేశ్‌ముఖ్‌పై ముంబై మాజీ పోలీసు కమిషనర్ పరం బీర్ సింగ్ చేసిన ఆరోపణలపై ఇవాళ ఎన్సీపీ నేత శరద్ పవార్ స్పందించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ముఖేశ్ అంబానీ సెక్యూర్టీ విచారణ అంశాన్ని తప్పుదోవ పట్టించేందుకు హోంమంత్రిపై అవినీతి ఆరోపణలు చేసినట్లు పవార్ అన్నారు. అంబానీ బాంబు బెదిరింపు కేసుతో సంబంధం ఉన్న మన్సూక్ హిరేన్‌ను ఎవరు హత్య చేశారో కూడా విచారణలో తేలుతుందని ఆయన తెలిపారు. ముంబై ఏటీఎస్ ఈ కేసును సరైన రీతిలోనే విచారిస్తోందని, దాన్ని పక్కదోవ పట్టించేందుకు, పరం బీర్ నిరాధార ఆరోపణలు చేస్తున్నారని శరద్ పవార్ తెలిపారు. హోంమంత్రి అనిల్ దేశ్‌ముఖ్ ఎట్టి పరిస్థితుల్లో రాజీనామా చేసేది లేదని పవార్ స్పష్టం చేశారు.ఇన్‌స్పెక్టర్ సచిన్ వాజేను మంత్రి దేశ్‌ముఖ్ కలవలేదని, ఎందుకంటే ఆ సమయంలో ఆయన కరోనా చికిత్స పొందారని శరద్ పవార్ తెలిపారు. పబ్బులు, రెస్టారెంట్ల నుంచి నెలకు వంద కోట్లు వసూల్ చేయాలని దేశ్‌ముఖ్ పోలీసులకు ఆదేశించినట్లు పరం బీర్ తన లేఖలో ఆరోపించారు. అయితే ఫిబ్రవరి 5వ తేదీ నుంచి 27వ తేదీ మధ్య మంత్రి దేశ్‌ముఖ్ హాస్పిటల్‌లో ఉన్నారని, నాగపూర్‌లోని తన ఇంట్లో చికిత్స పొందుతున్నట్లు ఆయన చెప్పారు. అందుకే ఆయన రాజీనామా చేయాల్సిన అవసరం లేదని పవార్ తెలిపారు. అంబానీ బాంబు బెదిరింపు కేసు విచారణ సరిగా సాగడం లేదని మాజీ పోలీసు కమిషనర్ పరం బీర్ సింగ్‌ను హోమ్‌గార్డ్స్ డీజీగా బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో మాజీ పోలీసు కమిషనర్.. మంత్రి దేశ్‌ముఖ్‌పై అవినీతి ఆరోపణలు చేశారు. సీఎం ఉద్దవ్‌కు పరం బీర్ లేఖ రాశారు. హోంమంత్రి వసూళ్ల రాకెట్ మొదలుపెట్టిన ఆ లేఖలో పోలీసు ఆఫీసర్ ఆరోపించారు. సచిన్ వాజే కూడా ఆ జాబితాలో ఉన్నట్లు ఆయన తెలిపారు.

కరోనా హాట్‌స్పాట్‌లుగా జాతరలు

విద్యార్థులు, ఉపాధ్యాయులకు సోకడంపై ఆందోళన

కరీంనగర్,మార్చి221(ఆర్ఎన్ఎ): కరోనా సోకిన వారిలో ఎక్కువమంది ఇటీవల జరుగుతున్న జాతరలకు వెళ్ళివచ్చిన వారు, పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులే ఎక్కువగా ఉంటున్నట్లు తెలుస్తున్నది. పాఠశాలలు, జాతరలు కరోనా హాట్‌స్పాట్‌లుగా మారాయనే ఆందోళన వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి జిల్లా పరిధిలో దాదాపు 200మందికి వ్యాధి సోకడంతో మరోసారి కరోనా విజృంభిస్తున్నదనే స్పష్టత వచ్చింది.

దీనితో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కూడా అప్రమత్తమై పరీక్షలను పెంచి రోగనిర్ధారణపై దృష్టిసారిస్తున్నారు. కరోనా మరోసారి కోరలు చాస్తూ ప్రమాదఘంటికలను మోగిస్తున్నది. ప్రజలు, అధికారగణం అప్రమత్తమై ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకపోతే ఉమ్మడి జిల్లా పరిధిలో మహమ్మారి మరోసారి విజృంభించి మరికొందరిని బలిగొనడంతో పాటు జనజీవితాన్ని అస్తవ్యస్థం చేసే ప్రమాదం పొంచి ఉన్నది. ప్రధానంగా జిల్లా కేంద్రాల్లో, పట్టణ ప్రాంతాల్లో వ్యాధి విజృంభణ ఎక్కువగా ఉన్నది. పాఠశాలలు, జాతరలు జరిగే ప్రదేశాలు హాట్‌స్పాట్‌లుగా మారి వ్యాధి విజృంభణకు కారణమవుతున్నాయి. రెండు రోజులుగా పెరుగుతున్న కరోనా కేసులు ఉమ్మడి జిల్లా పరిధిలోని కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల్లో ప్రజలను వణికిస్తున్నాయి. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ వ్యాధి నిర్ధారణ కేంద్రాలలో పరీక్షలు చేయించుకున్న వారిలోనే 32 మందికి కరోనా సోకినట్లు తేలింది. ప్రైవేట్ పరీక్షా కేంద్రాలలో సిటీస్కాన్ ద్వారా రోగ నిర్ధారణ చేయించు కున్న వారి సంఖ్య ఇంచుమించు ఇంతే ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి మండలంలో ముగ్గురికి, హుజురాబాద్ మండలంలో ముగ్గురికి, రామడుగు మండలంలో ఇద్దరికి, వీణవంక, శంకరపట్నం మండలాల్లో ఒక్కొక్కరికి వ్యాధి నిర్ధారణ అయింది.

జిల్లా వ్యాప్తంగా ఒకే రోజు 43 మందికి కరోనా సోకడం కలవరపెడుతున్నది. శంకరపట్నంలో ఒక బ్యాంకు ఉద్యోగికి కరోనా సోకడంతో బ్యాంకును మూసివేశారు. అలాగే హుజురాబాద్ మండలం రాంపూర్ పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడికి కరోనా సోకినట్లు నిర్ధారణ కావడంతో విద్యార్థులకు కూడా పరీక్షలు నిర్వహిస్తున్నారు. జగిత్యాల జిల్లాలో 43 మందికి, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 32 మందికి, కరీంనగర్ జిల్లాలో 13 మందికి, పెద్దపల్లి జిల్లాలో నలుగురికి కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. ఇందులో జగిత్యాల బాలికల గురుకుల పాఠశాలలో 21 మంది విద్యార్థులు, ఒక నాల్గవ తరగతి ఉద్యోగి, రాజన్న సిరిసిల్లలోని కోనరావుపేట కస్తూర్బా పాఠశాలకు చెందిన విద్యార్థులున్నారు.

ఒకే రోజు 36 మంది విద్యార్థులకు కరోనా సోకడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కరోనా కట్టడి కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నప్పటికీ జిల్లాలో వ్యాపారాలు, వాణిజ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా మహమ్మారిని తరిమికొట్టడానికి అనేక చర్యలు తీసుకున్నా సెకండ్ వేవ్ ప్రచారం మరోమారు ఆందోళన కలిగిస్తోంది. ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తున్నా విజృంభణ ఆగడం లేదు. ఎక్కడా అజాగ్రత్త లేకుండా చివరకు ఆర్టీసీ బస్సుల్లో శానిటైజర్లను ఉపయోగిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పలువురి ఇళ్ల వద్ద శానిటైజర్లను అందిస్తున్నారు. వ్యాపారసంస్థలు ప్రజలు అవసరం మేరకే బయటకు వస్తున్నారు. గ్రామాల్లో గల్ఫ్ నుంచి వచ్చే వారి వివరాలను సేకరిస్తున్నారు. కరోనా ఎలాంటి ప్రభావం చూపుతుందోననే జిల్లా ప్రజల్లో మరోమారు ఆందోళన నెలకొంది. జిల్లాలోని షాపింగ్‌మాల్‌లు, దుకాణాలు, సినిమా హాళ్లు, బార్ అండ్ రెస్టారెంట్‌లు, హోటళ్లు, చిన్నచిన్న సంస్థలు ఇప్పుడిప్పుడే కోలుకునే దిశగా పయనిస్తున్నాయి. పరిస్థితులు ఇలాగే కొనగితే మరోమారు వ్యాపార సంస్థలు భారీ నష్టం చవిచూసే అవకాశం ఉంది. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో వ్యాపారాలు కోట్ల మేర ఆదాయాన్ని కోల్పోయారు. ఇది ఇలాగే కొనసాగితే వాణిజ్య రంగం కోలుకోవ డానికి సమయం పట్టే అవకాశం ఉంది. గత ఏడాది కాలంగా చికెన్, మటన్ వ్యాపారాలు దెబ్బతిన్నాయి. బార్ అండ్ రెస్టారెంట్లు హోటళ్లు మూసివేయడంతో నాన్‌వెజ్ మార్కెట్లు వెలవెల బోయాయి. వివిధ పట్టణాలు, విదేశాల నుంచి వచ్చే పార్సిల్స్ నిలిచిపోవడంతో కొరియర్ వ్యాపారంపై ప్రభావం చూపుతోంది. విదేశాల నుంచి కూడా తాత్కాలికంగా నిలిచిపోయాయి. కరోనా వైరస్‌ను అరికట్టడానికి జిల్లా యంత్రాంగం కదిలింది. వీరితోపాటు ప్రజాప్రతినిధులు, గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దే ప్రయత్నాలు

అభివృద్ధి మంత్రంగా పథకాలకు పెద్దపీట
కులవృత్తులకు ప్రాధాన్యంతో మారనున్న ఆర్థిక చిత్రం

హైదరాబాద్,మార్చి22(ఆర్ఎన్ఎ): మనిషి ఎదుగడానికి అభివృద్ధి మార్గాలు తెరిచి పెట్టడమే పేదరిక నిర్మూలన పథకాల లక్ష్యం కావాలని ఐక్యరాజ్య సమితి ఘోషిస్తున్నది. ఈ భావనతోనే అభివృద్ధి వ్యూహాలకు రూపకల్పన చేశారు. గతంలో ఉమ్మడి రాష్ట్ర పాలకులకు ప్రచారార్భాటమే తప్ప పేదరిక నిర్మూలన పట్ల చిత్తశుద్ధి ప్రకటించలేదు. అందుకే ప్రజలకు దానిపై ఆసక్తి కూడా క్రమంగా తగ్గుతూ వస్తోంది. బడ్జెట్ అంటే సంవత్స రానికొక్కమారు ప్రభుత్వాలు చట్టసభల్లో ప్రవేశపెట్టే తద్దినంగా ప్రజలు భావించే స్థితి వచ్చిందంటే దానికి కారణం పాలకులు వాటిని వాస్తవ పరిస్థితులకు దూరంచేసి అంకెల గారడీగా మార్చడమే. పేదల సంక్షేమానికి పెద్దపీట వేయడం, వ్యవసాయం దాని అనుబంధ రంగాలకు జవజీవాలు సమకూర్చడం, కులవృత్తులకు ఆలంబన, గ్రామీణ సమాజాన్ని అభివృద్ధి కాముకమైనదిగా చూడటం మొదలైనవన్నీ గమనించడం ఆర్థిక ప్రగతికి దోహద పడిందనే చెప్పాలి. పదేళ్లపాటు నిరాఘాటంగా పాలన చేసిన కాంగ్రెస్ దేశాన్ని, రాష్ట్రాలను సర్వనాశనం చేసింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దిగజారింది. కులవృత్తులకు ప్రాధాన్యం లేకుండా పోయింది. చిన్ననీటి పారుదల రంగం వట్టి పోయింది. ప్రాజెక్టులు, మేఘమథనం పేరుతో ఉమ్మడి ఎపిని దోచుకు తిన్నారు. అయితే ఇలాంటి వారే ఇప్పుడు గగ్గోలు పెడుతన్నారు. గతంలో బడ్జెట్‌లో కేటాయింపులు ఘనంగా చూపించడం ఖర్చుల్లో కోతలు పెట్టడం ప్రభుత్వాల ఘన కార్యాలుగా చెప్పుకున్నారు. బడ్జెట్‌లో తాయిలాలు ప్రకటించడం, భారాలు తరువాత వేయడం కూడా మరో ఎత్తుగద వేయడం కాంగ్రెస్ హయాంలో జరిగిందని చెప్పడానికి అనుమానాలు అక్కర్లేదు.

వార్షిక బడ్జెట్‌లో ఇలాంటి విన్యాసాలన్నిటినీ గతంలో ప్రదర్శించారు. బడ్జెట్ అంకెలకూ వాస్తవ ఖర్చులకూ సంబంధం లేకుండా ప్రభుత్వ వ్యవహారాలు నడిచాయి. కానీ ఇప్పుడు తెలంగాణలో వాస్తవాలకు దగ్గరగా లెక్కలు వేశారు. మనగురించి బడ్జెట్‌లో చర్చించారన్న భరోసా ఆయా వర్గాలకు కలిగింది. సామాజికాభివృద్ధిని ఆర్థిక కోణంలోనే చూడలేము. పారిశ్రామికాభివృద్ధి ఒక్కటే కొలమానం కాదు. సమాజ సంపూర్ణ వికాసమే అసలైన అభివృద్ధి అని గుర్తిస్తేనే ముందుకు సాగుతాం. కోట్లాది శ్రమజీవులు స్వాభిమానంతో జీవించాలనే, సాధికారత సాధించాలనే తెలంగాణలో సిఎం కేసీఆర్ ఆకాంక్షను బడ్జెట్ ప్రతిబింబిస్తున్నది. గ్రామీణ శ్రామిక సమాజ శక్తియుక్తులను సంపూర్ణంగా వినియోగంలోకి తేవడానికి ఇంతటి బృహత్ ప్రయత్నం సాగడం స్వాగతించాలి. అభివృద్ధి మునుగు తొడిగిన విదేశీ ఆర్థికవేత్తల సలహాలు, ఆధునికత పేర అడుక్కు తెచ్చుకున్న ఆర్థిక నమూనాలు కాదు మనకు కావలసింది. మన సమస్యలకు మన దేశీయ విధానాలలోనే పరిష్కారం సాధించాలన్న దృక్పథంతో ముందుకు సాగుతున్న తీరు ముదావహం. రైతులు, గొర్రెల పెంపకం దారులు, చేపలు పట్టేవారు, కంసాలి, కమ్మరి, వడ్రంగి వంటి విశ్వకర్మవర్గీయులు, నేతపనివారు- ఇట్లా సమస్త వృత్తుల సమాహారమే గ్రామీణ సమాజం. వీరందరికి కులవృత్తులలో తరతరాలుగా పెంపొందించుకున్న అపారమైన నైపుణ్యం ఉంటుంది. ఉన్నత విద్యావంతులు కూడా వృత్తి నైపుణ్యంలో వీరికి సరితూగ లేరు. గ్రామీణ సమాజంలో అపారంగా ఉన్న మానవ వనరులను, వృత్తి నైపుణ్యాన్ని తగురీతిలో ఉపయోగంలోకి తేవడమే లక్ష్యమని గమనిస్తే తెలిసిపోతుంది. ఓ రకంగా గతంలో కన్నా మేలైన కార్యక్రమాలు సాగుతున్నాయి. ఇదంతా అభివృద్ధి నిర్మాణంలో భాగంగా సాగుతున్నదని గుర్తించాలి.

కుంభసందేశ్ ద్వారా మేథోమథనం

దేశానికి దిశానిర్దేశం చేసేలా కార్యక్రమం

న్యూఢిల్లీ,మార్చి 22(ఆర్ఎన్ఎ): భారతదేశంలోని విభిన్న వాతావరణ పరిస్థితుల నుంచి వచ్చే సాధు సంతులు తమ తపోశక్తి ద్వారా పొందిన జ్ఞానాన్ని కుంభమేళలో చర్చకు పెట్టి మేథోమథనం చేసి దేశ కాలమాన పరిస్థితులకు తగ్గట్లుగా ఒక దిశా నిర్దేశం చేయుటకై ఇచ్చే సందేశాన్ని కుంభ్‌సందేశ్‌గా పిలుస్తారు.

కరోనా అనంతర ప్రపంచానికి కుంభ్‌సందేశ్ ఆవశ్యకతను తెలియప రచడానికి, భారతదేశ సాంప్రదాయాలను పరిరక్షించడమే కాకుండా ప్రాముఖ్యతను కొత్త తరానికి చాటిచెప్పడం కోసం గ్రామోదయ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ టెక్నాలజీ జీకాట్ మిషన్ 5151 సంస్థ ఆధ్వర్యంలో తలపెట్టిన కుంభ్ సందేశ్ యాత్ర ఢిల్లీకి చేరింది. ఈ సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో జీకాట్ మిషన్ 5151 ప్రతినిధులు మంకెన శ్రీనివాస్‌రెడ్డి, ఢిల్లీ వసంత్‌లు పలు విషయాలు వెల్లడించారు. భారతదేశ స్వాతంత్రత్య, ఘనతంత్ర శతాబ్ది ఉత్సవాల వరకు నవీన భారత నిర్మాణం కోసం 28సంవత్సరాల సుదీర్ఘ ప్రణాళికతో గత నెల 27న తమిళనాడులోని కన్యాకుమారిలో ప్రారంభమైన కుంభ్ సందేశ్ యాత్ర 7రాష్ట్రాల మీదుగా సుమారు 7 వేల కిలోమీటర్లు ప్రయాణం చేసిందని తెలిపారు. జీకాట్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ యాత్ర సుమారు 500 పట్టణాలలో పర్యటిస్తూ సాగిందని వారు వివరించారు. హైదరాబాద్‌లో మొదలైన కుంభ్‌సందేశ్ సన్నాహక యాత్రను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రారంభించగా.. యాత్ర.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గుండా సాగి కన్యాకుమారికి చేరిందన్నారు. అనంతరం తమిళనాడులోని కన్యాకుమారి దగ్గర త్రివేణి సంగమం నుంచి ఫిబ్రవరి 27న అధికారికంగా ప్రారంభమై ఈ కుంభ్‌సందేశ్ యాత్ర కుంభమేళా జరిగే మొత్తం నాలుగు క్షేత్రాలు నాస

రైతులకు అండగా ఉంటాం

-ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపికి గుణపాఠం చెప్పారు

నిజామాబాద్,మార్చి22(ఆర్ఎన్ఎ): పసుపు రైతులకు అంతో ఇంతో మేలు చేసేది సిఎం కెసిఆర్ మాత్రమేనని ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. ఎంపి ధర్మపురి అర్వింద్ చేతులెత్తేసారని మండిపడారు. సమస్యలు పరిష్కరించడమే కేసీఆర్ లక్ష్యమన్నారు. రైతులకు అండగా కెసిఆర్ నిలిచారని అన్నారు. వారికి తప్పకుండా న్యాయం చేస్తామని అన్నారు. బిజెపిని నమ్ముకుంటే ఏమీ జరగదని తేలిపోయిందన్నారు. తెలంగాణలో రైతులకు న్యాం చేయడంలో కెసిఆర్‌ను మించిన నేత లేరన్నారు. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలల్లో బిజెపికి మంచి గుణపాఠం చెప్పారని అన్నారు. గతంలోనూ ఎర్రజొన్న రైతులకు అండగా ఉన్న ఏకైక ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. రైతులకు మేలు చేసే విధంగా కేసీఆర్ నిరంతరం ఆలోచిస్తారని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీలు ఆగమాగం చేస్తే మీరు ఆగం కావొద్దంటూ హితబోధ చేస్తునే పసుపు రైతుల మేలు కోసం, గిట్టుబాటు ధర కోసం పసుపును తెలంగాణ బ్రాండ్ పేరుతో మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేసి దేశవ్యాప్తంగా ఎగుమతి చేసే ప్రణాళికలు చేస్తున్నామని కెసిఆర్ గతంలోనే ప్రకటించడం గమనించాలని అన్నారు.

యూనివర్సిటీల్లోని ఖాళీలను భర్తీ చేస్తాం : మంత్రి హరీష్ రావు



హైదరాబాద్ , మార్చి22 రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లోని ఖాళీలను భర్తీ చేస్తామని ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు స్పష్టం చేశారు. శాసనసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా హరీష్ రావు మాట్లాడారు. ఉస్మానియా యూనివర్సిటీలోని ఖాళీలతో పాటు మిగతా యూనివర్సిటీల్లోని ఖాళీలను నింపడానికి గతంలోనే నోటిఫికేషన్ ఇచ్చాం. పరీక్షలు, ఇంటర్వ్యూలు అయిపోయాక ఫలితాలు వచ్చే సమయంలో ఉన్నత న్యాయస్థానాల్లో కొందరు పిటిషన్లు దాఖలు చేయడం వల్ల స్టే రావడంతో నియామకాలు ఆగిపోయాయి. ఈ స్టే ఆర్డర్ వల్ల దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని యూనివర్సిటీల్లో నియామకాలు ఆగిపోయాయి. ఇది కేంద్రం దృష్టికి కూడా వెళ్లింది. ఈ క్రమంలో వర్సిటీల్లో ఖాళీల భర్తీకి సంబంధించి కేంద్రం.. రాజ్యాంగ సవరణ చేస్తోంది.. అది పూర్తయిన వెంటనే వర్సిటీల్లోని ఖాళీలన్నింటిని భర్తీ చేస్తామన్నారు. ఉద్యోగులకు ప్రమోషన్లు ఇచ్చి.. ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. నిరుద్యోగులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటి వరకు లక్షా 34 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని మంత్రి హరీష్ రావు తెలిపారు.

కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి షాక్

-మూడు నియోజకవర్గాల్లో నామినేషన్లు తిరస్కరణ

తిరువనంతపురం,మార్చి22(ఆర్ఎన్ఎ): కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి షాక్ తగిలింది. ముగ్గురు ఎన్డీయే అభ్యర్థుల నామినేషన్లను రిటర్నింగ్ ఆఫీసర్లు తిరస్కరించారు. తలస్సేరి నియోజకర్గం నుంచి పోటీ చేయాలని భావించిన బీజేపీ అభ్యర్థి, పార్టీ కన్నూరు అధ్యక్షుడు హరిదాస్ నామినేషన్ తిరస్కరణకు గురైంది. అభ్యర్థి ఇచ్చిన ఫామ్‌పై బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా సంతకం లేదంటూ ఆయన నామినేషన్‌ను తిరస్కరించారు. ఇదే కారణంతో గురువాయూర్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నివేదితా సుబ్రమణియమ్ నామినేషన్ కూడా తిరస్కరణకు గురవడం గమనార్హం. ఇక ఇడుక్కిలోని దేవికులం నియోజకవర్గంలో ఏఐఏడీఎంకే అభ్యర్థి ధనలక్ష్మి నామినేషన్‌ను తిరస్కరించారు. ఫామ్‌ను పూర్తిగా నింపలేదన్న కారణంతో రిటర్నింగ్ ఆఫీసర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నియోజకవర్గంలో ఏఐఏడీఎంకేకు బీజేపీ మద్దతు ఇస్తోంది. అయితే తమ నామినేషన్లను తిరస్కరించడంపై ఇద్దరు బీజేపీ అభ్యర్థులు హైకోర్టుకెళ్లారు. దీనిపై ఎన్నికల సంఘానికి కోర్టు నోటీసులు జారీ చేసింది.

వేసవి వస్తోందంటే ఏటా నీటికి కటకటలు

జాతీయ జలవిధానంపై కానరాని చిత్తశుద్ధి

కృష్ణా నీటి పంపకాల్లో సమన్యాయం జరగాలి

న్యూఢిల్లీ,మార్చి22(ఆర్ఎన్ఎ): వేసవి వస్తోందంటే ఏటా నీటికి కటకటలు తప్పడం లేదు. మంచినీటికి దిక్కు ఉండడం లేదు. ఈ యేడాది భారీగా వర్షాలు కురిసినా ఇప్పుడు పల్లెలు, పట్టణాల్లో మళ్లీ నీటి కొరతకు సంబంధించిన ఆందోళనలు కానవస్తున్నాయి. నదీజలాల విషయంలో జాతీయ విధానం తీసుకుని రావడంలో పాలకులు విఫలమయ్యారు. దేశంలోని నదీజలాల లభ్యత, పంపకాలను పరిశీలిస్తే జాతీయ జలవిధానం అవసర మన్న విషయాన్ని కేంద్రం గుర్తించడం లేదు. ఈ దేశంలో ఉన్న జలాలపై దేశప్రజలందరికి సమాన హక్కులు ఉండాలి. రైతులకు సమాన వాటా రావాలి. ఎగువ రాష్ట్రాలే నీటిని ఒడిసి పట్టుకుని దిగువ రాష్ట్రాలకు మొండిచేయి చూపే విధానం పోవాలి. లేకుంటే భవిష్యత్‌లో మరిన్ని సమస్యలు రాగలవు. అలాగే నీటిని ఒడిసి పట్టే విధానాలు విస్మరించడం వల్ల ఏటా మంచినీటి కొరతలు వేదిస్తున్నాయి. దీంతో సాగు,తాగునీటికి ఏటా కటకట తప్పడం లేదు. జాతీయ జలవిధానం రూపొందించి నదీ జలాల సమగ్ర వినయోగం జరిగివుంటే దేశంలో కరవు తాండవించేది కాదు. ఇప్పటికే కావేరీ జలాల విషయమై కర్ణాటక, తమిళనాడు సిగపట్లు పడుతున్నాయి. ఈ సమన్య రాగానే ఉభయారాష్ట్రాలు భగ్గుమంటున్నాయి. కృష్ణా నదీ జలాల పంపిణీలో ఉభయ తెలుగు రాష్ట్రాలకూ అన్యాయం జరిగింది. కర్ణాటక పైన ఆల్మట్టి, నారాయణపూర్ రిజర్వాయర్లు కట్టడంతో కిందికి చుక్కనీరు రాని పరిస్థితి ఏర్పడింది. వరదలు వస్తే తప్ప నీరు రాని దుస్థితి ఏర్పడింది. తాజాగా ఇప్పుడు కృష్ణాలో తాగునీటి అసవరాలకు కూడా నీరు అందని దుస్థితి ఏర్పడింది. ఈ రకమైన వివాదాల్ని మున్ముందు నివారించే దిశగా కేంద్రం, ట్రిబ్యునళ్లు సహకరించాలి. తుదితీర్పు వచ్చేలోగా తెలుగు రాష్ట్రాలు సమర్థ వంతమైన వాదనతో తమ న్యాయమైన హక్కుల్ని కాపాడుకోవాల్సిన అవసరముంది. ఇవన్నీ పరిష్కారం కావాల్సిన సమయంలో కేంద్రం కూడా సమభావనతో ఉండాలి. ఆల్మట్టి,నారాయణపూర్‌లను కట్టుకుని నీటిని వాడుకుంటున్న కర్నాటక తీరువల్ల కిందికి చుక్కనీరురాని పరిస్థితి ఏర్పడింది. అందుకే సుప్రీం కోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో ప్రస్తుతానికి అమల్లో ఉన్న బచావత్ కేటాయింపులను ప్రాజెక్టులవారీగా, రాష్ట్రాల వారీగా పుఃనపంపిణీ చేయాలని ఏపీ, తెలంగాణలు డిమాండ్ చేస్తున్నాయి. కావేరీ విషయంలో ఇదే జరిగింది. ఇప్పుడు కర్నాటక నీటిని అంతా వాడుకుంటే తమిళనాడు గతేం కానుందన్నది అందరికి తెలిసిందే. ఈ దశలో కేంద్రం నదీజలాల పంపిణీని సీరియస్‌గా తీసుకోవాలి. ఇది జాతీయ సమస్యగా చూడాలి. తక్షణ సమస్యగా పరిగణించాలి. కావేరీ, కృష్ణా వివాదాలు ముదరక ముందే ఓ నిర్ణయం తీసుకుని జాతీయ జలవిధానానికి శ్రీకారం చుట్టాలి. భవిష్యత్ యుద్ధాలకు అడ్డుకట్ట వేయాలి. తెలంగాణ సీఎం కెసిఆర్ చెప్పినట్లుగా నదీజలాల లభ్యతను దృష్టిలో పెట్టుకుని అనుసంధానానికి పూనుకోవాలి. ఎపిలో పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను కృష్ణాకు తరలించే బృహత్తర పథకం సాగింది. దీంతో ఆ రాష్ట్రంలో కృష్ణాడెల్టాలో సమన్య రాకుండా చూసుకున్నారు. ఇదో ఉదాహరణ మాత్రమే. అలాగే కాళేశ్వరం పూర్తయితే తెలంగాణ కూడా సస్యశ్యామలం కాగలదు. కేంద్రం వీటిని పరిశీలించి జాతీయ జలవిధానం అనుసరించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం నిల్వ ఉన్న కృష్ణానీటిని వాడుకునే సందర్భంగా ఇటీవల కృష్ణా యాజమాన్య బోర్డు తీర్పుతో అటు తెలంగాణ, ఇటు ఎపి కొంత అసహనం వ్యక్తం చేశాయి. ఉమ్మడి రాష్ట్రంలో నీరు ఎటు ఎంత పోతున్నదన్న ప్రశ్న ఉత్పన్నం కాలేదు. కానీ విభజన తరవాత ఇప్పుడు లెక్కటు పక్కాగా తీయడంతో తెలంగాణ వాటా దక్కించుకునే స్థితి వచ్చింది. రెండు రాష్ట్రాలుగా విడిపోయిన పిమ్మట వెలువడిన ఈ తీర్పు మరింత ఎక్కువ స్థాయిలో రెండు రాష్ట్రాలనూ నష్టపరిచే రీతిలో ఉంది. కొత్త రాష్ట్రం ఏర్పడి, నదీజలాల్లో కొత్త వాటాదారు వచ్చినపుడు నదీ జలాల వాటాదారులందరికీ దామాషాగా తిరిగి తమతమ హక్కు లెంతవరకో పునర్నిర్వచించాల్సి ఉంది. అయితే ఇక్కడ ఆ న్యాయన్ని పాటించకుండా పాత రాష్ట్రంలో ఉన్న వాటాను ఇద్దరు పంచుకోవాలని చెప్పడం సరికాదు. ఎగువ రాష్ట్రాలను విడిచిపెట్టి, దిగువ రాష్ట్రాలను పాత లెక్కల్లోనే తేల్చుకోమనడం అన్యాయం కాక మరోటి కాదు. దీనిని పంచుకోవాల్సి వస్తే ట్రిబ్యునల్ అవసరమే లేదు. వర్షపాతం తగ్గి, నదీజలాల లభ్యతలో కొరత ఉండడం సాధారణంగా మారినప్పుడు అందుకు తగ్గట్టుగా న్యాయంగా, స్పష్టంగా పంపిణీ జరగాల్సిన అవసరాన్ని ట్రిబ్యునల్ గమనంలోకి తీసుకున్నట్టు లేదు. బ్రిజేష్ ట్రిబ్యునల్ లో కౌంటర్ దాఖలు చేయడం ద్వారా కేంద్రం రెండు తెలుగు రాష్ట్రాలకు అన్యాయం చేసింది. ఉమ్మడి ఏపీ విభజనతో నదీ పరీవాహక రాష్ట్రాలుగా ఉన్న మహారాష్ట్ర, కర్నాటక, తెలంగాణ, ఏపిలకు సమాన హక్కులు ఉండాలి. నీటి పంపిణీ పంచాయతీ నుంచి మహారాష్ట్ర, కర్నాటకలను ట్రిబ్యునల్ మినహాయించడం సహజ న్యాయ సూత్రాలకు, అంతర్జాతీయ నీటి చట్టాలకు పూర్తి విరుద్ధం. బ్రిజేష్ ట్రిబ్యునల్ అవలంబిస్తున్న ధోరణి, అది చేపట్టిన విచారణ మొదటి నుంచీ ఎగువ రాష్ట్రలకు అనుకూలంగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేకంగా సాగింది. మిగులు జలాలపై దిగువ రాష్ట్రమైన ఉమ్మడి ఏపీకి బచావత్ అవార్డు పూర్తి హక్కులు కల్పించగా బ్రిజేష్ ట్రిబ్యునల్ మిగులు జలాల్లో ఎగువ రాష్ట్రాలకు వాటా ఇచ్చి తన అశాస్త్రీయ విధానంతో ఏపీకి తీరని అన్యాయం చేసింది. ఈ అన్యాయంపై ఇంకా పేచీలు కొనసాగుతున్నాయి. నీటి లభ్యత లేని సమయంలో ఎగువ రాష్ట్రాలు తమకు కేటాయించిన నీటిని వాడుకుంటే కిందికి చుక్కరాదు. దిగువ రాష్ట్రం అనివార్యంగా నష్టపోవాల్సిందే. కొత్తగా తెలంగాణ ఏర్పడ్డ కారణంగా ఇప్పుడు నీటిని అన్ని రాష్ట్రాలు సమానంగా పంచుకునేలా తీర్పు ఉండాలి. అప్పుడే న్యాయం జరగగలదు. తెలంగాణ, ఆంధ్ర సమస్యగా ఉద్వేగాలతో ముడిపెట్టకుండా రెండు తెలుగు రాష్ట్రాలు సమన్వయంతో పని చేయాలి.

దేశంలో ఆందోళనకరంగా కరోనా కేసులు

గతేడాది మాదిరిగా పెరుగుతున్న పాజిటివ్ సంఖ్య

మహారాష్ట్రలోనే 30వేల పైచిలుకు కేసులు నమోదు

న్యూఢిల్లీ,మార్చి22(ఆర్ఎన్ఎ): దేశంలో కరోనా ఉధృతి ఆందోళనకరంగా ఉంది. రోజువారీ కేసులు 50వేలకు చేరువవుతుండగా.. మరణాలు 200కు పైబడ్డాయి. కరోనా కొత్త కేసుల కారణంగా క్రియాశీల రేటు పెరుగుతోంది.ఆదివారం 8,80,655 మందికి కొవిడ్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా..46,951 పాజిటివ్ కేసులు వెలుగుచూశాయి. ప్రస్తుతం దేశంలో నవంబర్ ప్రారంభం నాటి విజృంభణ కనిపిస్తోంది. ఈ మహ్మమారి కారణంగా తాజాగా 212 మరణాలు సంభవించాయి. దేశవ్యాప్తంగా 1,16,46,081 కోట్ల మంది వైరస్ బారినపడగా.. 1,59,967 మంది మృత్యుఒడికి చేరుకున్నారని సోమవారం కేంద్రం వెల్లడించింది.

నిన్నటి వరకు 3,34,646 మంది వైరస్‌తో బాధపడుతుండగా.. క్రియాశీల రేటు 2.66 శాతానికి చేరింది. గడిచిన 24 గంటల్లో 21,180 మంది కొవిడ్ నుంచి కోలుకున్నారు. పాజిటివ్ కేసుల్లో రికవరీలు సగం కంటే తక్కువగా ఉండటం ఆందోళనకలిగిస్తోంది. ఇప్పటి వరకు 1.11 కోట్ల మందికి పైగా వైరస్ నుంచి బయటపడగా.. రికవరీ రేటు 95.96 శాతానికి తగ్గింది. మహారాష్ట్ర కరోనా మహమ్మారి గుప్పిట చిక్కుకుని పోయింది. గడిచిన 24 గంటల్లో అక్కడ 30,535 కొత్త కేసులు వెలుగుచూశాయి. దేశవ్యాప్తంగా కరోనా కేసులు 46,951గా ఉండగా.. ఒక్క ఆ రాష్ట్రంలోనే 30వేల పై చిలుకు కేసులు బయటపడ్డాయి. మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య 24లక్షల మార్కును దాటింది. తాజాగా 99 మంది మృత్యుఒడికి చేరగా..నిన్నటి వరకు 53,399 మంది ప్రాణాలు వదిలారు. అక్కడ 22,14,867 రికవరీలు.. 2,11,416 క్రియాశీల కేసులున్నాయి. ఆర్థిక రాజధాని ముంబయిలో 3,779 మంది వైరస్ బారినపడ్డారు.

కరోనా కట్టడి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన టీకా కార్యక్రమం నిర్విఘ్నంగా సాగుతోంది. మార్చి 21న 4,62,157 మంది టీకాలు వేయించుకున్నారు. దాంతో ఇప్పటి వరకు టీకాలు తీసుకున్నవారి సంఖ్య 4,50,65,998కి చేరుకుంది.

దివ్యాంగులకు అండగా నిలిచిన ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, మార్చి 22: ఆపన్నులను అందుకోవడంలో ముందుండే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. విధివంచితులై దివ్యాంగులుగా మారిన ముగ్గురు యువకులకు చేయూతనిచ్చారు. వివిధ కారణాల వల్ల దివ్యాంగులుగా మారిన కరీంనగర్‌కు చెందిన శ్రీనివాస్, మహబూబ్ నగర్‌కు చెందిన నరేష్, సుల్తానాబాద్‌కు చెందిన ఉమా మహేష్ లకు హైదరాబాద్‌లో మూడు చక్రాల స్కూటీలను ఎమ్మెల్సీ కవిత అందజేసారు.

కరీంనగర్ జిల్లా కుమ్మర్ పల్లికి చెందిన శ్రీనివాస్ వెన్నెముక సమస్యతో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉన్నాడు. కుటుంబాన్ని పోషించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న శ్రీనివాస్ పరిస్థితి గురించి అతని స్నేహితుడు ట్వీట్ చేశారు. ట్విట్టర్ ద్వారా శ్రీనివాన్ పరిస్థితి గురించి తెలుసుకున్న కవిత అతని కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

ఈ రోజు హైదరాబాద్‌లో శ్రీనివాస్‌కు స్కూటీని అందజేసారు.

సుల్తానాబాద్ మండలం కంఠినెపల్లి గ్రామానికి చెందిన ఉమా మహేష్, మహబూబ్ నగర్ జిల్లా మార్కెల్ గ్రామానికి చెందిన నరేష్ దురదృష్టవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదాల్లో రెండు కాళ్లు తీవ్రంగా దెబ్బతిని, వీల్ చైర్ కే పరిమితం అయ్యారు. ట్విట్టర్ ద్వారా ఉమా మహేష్, నరేష్ ల దీనస్థితి గురించి తెలుసుకున్న కవిత స్కూటీలు అందించి చేయూతనిచ్చారు.

ముగ్గురికి మూడు చక్రాల స్కూటీని అందించిన ఎమ్మెల్సీ కవిత ఎలాంటి సమస్య వచ్చినా అధైర్య పడొద్దని, అన్ని విధాలా అండగా ఉంటానని వారి కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. సోషల్ మీడియాలో పెట్టిన విజ్ఞప్తికి వెంటనే స్పందించడంతో పాటు సాయం అందించి అండగా నిలిచిన ఎమ్మెల్సీ కవితకు వారంతా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ కవిత జన్మదినం సందర్భంగా వారి అభిమానులు 30 మంది విద్యార్థులకు సైకిళ్లు, ఆరుగురు దివ్యాంగులకు స్కూటీలను అందించారు.

ఉద్యోగులకు 30శాతం ఫిట్‌మెంట్ హర్షణీయం

61 ఏళ్ల పదవీవిరమణ పెంపుతో సర్వత్రా ఆనందం

సిఎం కెసిఆర్‌ను కలసి అభినందించిన మంత్రులు

హైదరాబాద్,మార్చి22(ఆర్ఎన్ఎ):ఉద్యోగులకు 30శాతం ఫిట్ మెంట్, 61 ఏండ్ల వరకు ఉద్యోగ విరమణ వయసుని పెంచిన సందర్భంగా పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యేలు గంధ్ర వెంకటరమణారెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, నన్నపనేని నరేందర్ తదితరులతో కలిసి అసెంబ్లీలోని సీఎం చాంబర్‌లో ఆయనను కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ..ఉద్యోగుల సమాజం మొత్తం సంతోషంగా ఉందన్నారు. వారు ఊహించిన దానికంటే ఎక్కువ ఫిట్ మెంట్ ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తున్న ఉద్యోగులందరికీ ఎప్పటికి మరచిపోని రీతిలో సీఎం కేసీఆర్ పీఆర్సీ ఇచ్చారని మంత్రి పేర్కొన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగులకు పీఆర్సీని 30 శాతంగా ప్రకటించడంతో పాటు క్షేత్రస్థాయిలో గ్రామాల్లో అనేక సేవలందించే అంగన్ వాడీలకు కూడా మరోసారి వేతనాలు పెంచి సీఎం కేసీఆర్ అంగన్ వాడీల కుటుంబ పెద్దగా నిలిచారన స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ఈ మేరకు మహిళా శాసనసభ్యులతో కలిసి అసెంబ్లీలో సీఎం కేసీఆర్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపారు.హిళా, శిశు సంక్షేమ శాఖలోని 24వేల మంది అంగన్ వాడీల కుటుంబాలు ముఖ్యమంత్రి నిర్ణయం వల్ల లబ్ది పొందుతాయన్నారు. వారంతా సంతోషంగా ఉంటారని, వారి పక్షాన కృతజ్ఞతలన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవును ప్రకటించి ఈ ప్రభుత్వంలో మహిళలకు రాజకీయాల్లోనే కాదు అన్ని రంగాల్లో అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని మరోసారి చాటిచెప్పినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సహకార వ్యవస్త బలోపేతంతోనే రైతులకు మేలు

-దేశంలోని సహకార రంగాలను పరిశీలిస్తున్నాం: మంత్రి

హైదరాబాద్,మార్చి22(ఆర్ఎన్ఎ): సహకార వ్యవస్థ బలోపేతం అయితేనే రైతులకు మేలు జరుగుతుందని వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. అందుకే తెలంగాణలో సహకార వ్యవస్థను పటిష్టం చేసేందుకు కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

అలాగే దేశంలోని వివిధ రాష్ట్రాల సహకార రంగాలను కూడా పరిశీలిస్తున్నట్టు మంత్రి వెల్లడించారు. తెలంగాణలో సహకార బ్యాంకులు, సహకార సంఘాలు, చేనేత సంఘాలను పరిశీలించేందుకు భారత జాతీయ సహకార సంఘం అధ్యక్షులు, గుజరాత్ మాజీ మంత్రి దిలీప్ సంఘానిజీ సోమవారం మంత్రి నిరంజన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు వ్యవసాయం పై అవగాహన, మెళకువలు, రైతుల విజయగాథలను తెలుసు కునేందుకు రాష్ట్రంలో 2601 రైతు వేదికలను నిర్మించినట్టు తెలిఆపరు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధు సమితుల ద్వారా రైతులను ఒక వేదిక మీదకు తీసుకు వచ్చేందుకు చర్యలు చేపట్టారని తెలిపారు. తెలంగాణలో రైతు ఉత్పత్తి సంఘాలను కూడా ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. మహారాష్ట్రలో రైతు సహకార సంఘాలు అందరికీ ఆదర్శంగా ఉన్నాయని అన్నారు. 12వేల నుంచి 25వేల మంది రైతులు కలిసి ఏకంగా చక్కెర కర్మాగారాలను లాభాలలో నిర్వహించడం స్ఫూర్తిదాయకమని చెప్పారు.

మహారాష్ట్రలో రాష్ట్రపతి పాలన విధించాలి

అమిత్‌షాను కోరుతూ కేంద్రమంత్రి అథవాలే లేఖ

ముంబై,మార్చి22(ఆర్ఎన్ఎ): మహారాష్ట్రలో రాష్ట్రపతి పాలన విధించాలని కేంద్ర మంత్రి రామ్‌దాస్ అథవాలే డిమాండ్ చేశారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలో భాగమైన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్పీఐ) చీఫ్ అయిన ఆయన ఈ మేరకు సోమవారం కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ఒక లేఖ రాశారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేష్ అంబానీ ఇంటి వద్ద బాంబులు కలిగిన వాహనం కలకలం రేపడం, ఈ కేసులో పోలీస్ అధికారి సచిన్ వాజేపై ఆరోపణలు రావడం, సచిన్ వాజేను వంద కోట్లు వసూలు చేయాలని హోంమంత్రి అనిల్ దేశ్‌ముఖ్ అడిగారంటూ బదిలీ అయిన ముంబై పోలీస్ కమిషనర్ పరంబీర్ సింగ్ ఆరోపిస్తూ సిఎం ఉద్ధవ్‌కు లేఖ రాయడం వంటి అంశాలతోపాటు మరికొన్నింటిని అందులో పేర్కొన్నారు.

శాంతిభద్రతల విషయంలో మహారాష్ట్ర ప్రజలు రాష్ట్ర ప్రభుత్వంపై విశ్వాసం కోల్పోయారని రామ్‌దాస్ అథవాలే విమర్శించారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేసి అధ్యక్ష పాలన విధించాలని రిపబ్లికన్ పార్టీ డిమాండ్ చేస్తున్నదని తెలిపారు. ఈ మేరకు ఒక లేఖను కేంద్ర హోంమంత్రి అమిత్ షా కార్యాలయానికి పంపినట్లు ఆయన ట్వీట్ చేశారు.

ఉద్యోగులకు వరాల పట్ల హర్షం

హైదరాబాద్,మార్చి22:: సీఎం కేసీఆర్ ఉద్యోగులకు వరాలు ప్రకటించడం పట్ల తెలంగాణ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు కే పాపారావు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన వెంటనే ఉద్యోగులకు 43శాతం పీఆర్సీ ప్రకటించి వెన్నుదన్నుగా నిలిచారని పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ వయసు 61 ఏండ్లకు పెంచి.. 30 శాతం పీఆర్సీ ప్రకటించి ఉద్యోగుల పట్ల తనకున్న అమితమైన ప్రేమను కేసీఆర్ మరోసారి చాటుకున్నారు. ఉద్యోగుల పక్షపాతిగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తున్నదని అని ఆయన కొనియాడారు. పేదల సంక్షేమానికి అనే పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తూనే.. ఉద్యోగుల అభ్యున్నతికి సీఎం విశేషంగా కృషి చేస్తున్నారని పాపారావు పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వ ప్రకటన చూసైనా కళ్లు తెరవండి

-ఉద్యోగ సంఘాలకు జవహర్ హితవు

అమరావతి,మార్చి22(ఆర్ఎన్ఎ): తెలంగాణ ప్రభుత్వం ప్రకటన చూశాకైనా ఏపీ ఉద్యోగ సంఘం నాయకులు, మేధావులు మౌనం వీడాలి.. ఉద్యోగుల హక్కులను సాధించడం కోసం పోరాటానికి సిద్ధపడాలని తెలుగుదేశం సీనియర్ నేత జవహర్ తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీపీఎస్ విషయంలో వైసీపీ ప్రభుత్వంపై పోరాడాల్సిన సమయం మించిపోయిందన్నారు. వారం లో రద్దు అన్న సీపీఎస్ కొండెక్కిం దన్నారు. నిత్యావసర సరుకులు ఆకాశం వైపు పరుగెడుతున్నాయని జవహర్ చెప్పారు. ఉద్యోగ సంఘం నాయకులు సామాన్య ఉద్యోగుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని హక్కులకై పోరాడాలని వ్యాఖ్యానించారు. ఏపీ ఉద్యోగ సంఘం నాయకులు ప్రాతినిధ్యాలను పక్కన పెట్టారు, పోరాటాలు మరిచిపోయారు.. ఇప్పటికైనా ప్రభుత్వంపై పీఆర్సీ కోసం పోరాటం ప్రారంభించాలన్నారు. ఫిట్మెంట్ తగ్గకుండా పోరాడాలని చెప్పారు. కష్టాల్లో ఉన్నపుడు గత ప్రభుత్వం ఉదారంగ ప్రకటించిన ఫిట్మెంట్ కన్నా ఎక్కువ సాధించాలని జవహర్ పేర్కొన్నారు.

రైతులను ఆదుకునే నాధుడేడీ

-ప్రభుత్వ తీరుపై మండిపడ్డ ఆలపాటి రాజా

గుంటూరు,మార్చి22(ఆర్ఎన్ఎ): పంట నష్టపోయిన రైతులను పట్టించుకునే నాధుడు లేడని మాజీ మంత్రి ఆలపాటి రాజా తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ ఎక్కడ పని చేస్తుందో అర్థం కావడం లేదన్నారు. నాలుగు గోడలు మధ్య సీఎం జగన్ మాటలు ప్రకటనలకే పరిమితమయ్యాయని విమర్శించారు. వ్యవసాయం మూలిగే నక్క మీద తాటికాయ పడిన మాదిరిగా ఉందన్నారు. నష్టాలతో రైతు కుటుంబాలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రతిపక్ష నేతల మీద పెట్టే అక్రమ కేసుల మీద ఉన్న శ్రద్ధ రైతుల మీద లేదని మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆలపాటి రాజా డిమాండ్ చేశారు. ఇదిలావుంటే గత యేడాది వచ్చిన వరదల వల్ల నష్ట పోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాస రెడ్డి విమర్శలు గుప్పించారు. పరిహారం ఇవ్వడంలో కూడా పక్షపాతంగా వ్యవహరించారన్నారు. డెల్టాలో పసుపు పంట పూర్తిగా దెబ్బ తిన్నదని తెలిపారు. గుంటూరు డివిజన్‌లో మిరప పంట దెబ్బతిన్నదన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా పంటలు కోనుగోలు చేయడం లేదని మండిపడ్డారు. సీఎం ప్రకటన నీటి మూటగానే ఉందని వ్యాఖ్యానించారు. అన్ని రకాల పంటలకు తక్షణమే ఇన్‌పుట్ సబ్సిడి అందచేయాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లో ప్రభుత్వం స్పందించకపోతే ప్రత్యక్ష పోరాటం చేస్తామని మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు.

సౌర విద్యుత్‌కు అధిక ప్రాధాన్యం

గతంతో పోలిస్తే భారీగా పెరిగిన ఉత్పత్తి

సంప్రదాయేతర విద్యుత్‌కు సిఎం కెసిఆర్ ప్రోత్సాహం

అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి

హైదరాబాద్,మార్చి22(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో సౌరవిద్యుత్‌ను ప్రోత్సహిస్తున్నామని మంత్రి జగదీశ్ రెడ్డి తెలిపారు. సాంప్రదాయ

బొట్టు బొట్టును ఒడిసి పట్టి భద్రపరుచుకుందాం..!

(22 మార్చి 'ప్రపంచ నీటి దినోత్సవం' సందర్భంగా)

ప్రపంచవ్యాప్తంగా విస్తరించబడివున్న వృక్షజంతుజాల ఉనికికి మూలాధారం సజల ధారలే అని మనందరికీ తెలుసు. రసాయనశాస్త్ర వివరణ ప్రకారం రెండు హైడ్రోజన్ పరమాణువులు మరియు ఒక ఆక్సీజన్ పరమాణువు కలిసి ఏర్పడిన త్రిపరమాణుక నీటి అణువు భౌతికంగా ఆవిరి, ద్రవం మరియు ఘన మంచు రూపంలో అందుబాటులో ఉంటుంది. భూగోళంపై అందుబాటులో ఉన్న నీటిలో 2 శాతం మాత్రమే మానవ ఉపయోగానికి వీలుగా మరియు 98 శాతం సముద్ర లవణజలంగా లభ్యం అవుతున్నది. నీరు ప్రాణాధారమే కాదు సర్వవ్యాప్తం కూడా. భూగోళంపై అందుబాటులో ఉన్న సహజ నీటి వనరుల్లో సముద్రాలు, నదులు, ఉపనదులు, ఆనకట్టలు, సరస్సులు, చెరువులు, కుంటలు, బావులు లాంటివి అనేకం వస్తాయి. మానవాళి కనీస అవసరాలలో నీటికి తగు ధాన్యత ఉంది. తాగు సాగు నీటికి ప్రపంచ దేశాలు నిరంతరం తపన పడటం జరుగుతోంది. నీటి కొరత ప్రపంచ ముఖ్య సమస్యగా మానవజాతిని పట్టి పీడిస్తున్నది. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో '2030 వరకు అందరికీ నీరు మరియు పారిశుధ్య లభ్యత' అనే అంశం తీసుకోబడింది. నీటి ప్రాముఖ్యత, వృధాను అరికట్టడం, వర్షపు నీటి పరిరక్షణ, నీటి నిలువ ప్రదేశాల రక్షణ లాంటి అంశాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించే క్రమంలో భాగంగా 1993 నుంచి ప్రతి ఏటా 22 మార్చి రోజున 'ప్రపంచ నీటి దినోత్సవం' నిర్వహిస్తారు. ఈ ఏడాది ప్రపంచ నీటి దినం-2021 నినాదంగా 'నీటికి విలువనిద్దాం (వాల్యూయింగ్ వాటర్)' అనే అంశాన్ని తీసుకున్నారు. బావి ఎండినపుడు, నల్లా రానపుడు, బోర్‌లో నీరు లేక బావురుమన్నపుడు నీటి విలువ మనందరికీ తెలుస్తుంది.

ఇండియాలో నీటి కొరత అతి పెద్ద సమస్యగా నిలిచింది. భారతదేశంలోని ఫ్రెష్ వాటర్‌లో 80 శాతం వ్యవసాయ రంగానికే వినియోగపడుతున్నది. భారత వ్యవసాయంలో 50 శాతం నీటి ఆధార వరి, గోధుమలు, చెరకు, పత్తి లాంటి పంటలు మాత్రమే ఉన్నాయి. ఇండియాలోని వ్యవసాయ రంగాన్ని ఇతర దేశాలతో పోల్చితే రెండింతల నీటిని వినియోగిస్తున్నది. భారత్‌లో 63 శాతం బావుల ద్వారా మరియు 26 శాతం ఆనకట్టల క్రింద వ్యవసాయం నడుస్తున్నది. భారత్‌లో దాదాపు 30 మిలియన్ల బోర్ బావులు ఉన్నాయి.

ప్రపంచ భూగర్భ జలాల్లో 25 శాతం ఇండియా వినియోగిస్తున్నది. మన దేశంలోని దాదాపు 60 శాతం జిల్లాలు తీవ్ర నీటి కొరతను అనుభవిస్తున్నాయి. ప్రపంచ నీటి నాణ్యత సూచికలోని 122 దేశాల్లో భారత్ 120వ స్థానంలో నిలిచింది. నీటి కొరత కారణంగా మన జిడీపీలో 6 శాతం క్షీణత కనిపిస్తున్నది. దేశంలో సగం జనాభాకు సురక్షిత నీరు లభించడం లేదు. ఏడాదికి 2 లక్షల ప్రజలు నీటి కొరతతో మరణిస్తున్నారు. ఇండియాలో నేటికీ 82 శాతం కుటుంబాలకు సురక్షిత నల్లా నీరు దొరకడం లేదనే వాస్తవం మింగుడు పడడం లేదు.

గృహ అవసరాలు, ఆహారం, ఆరోగ్యం, విద్య, ఆర్థిక వృద్ధి, సంస్కృతి, పర్యావరణం లాంటివి నీటి లభ్యతకు సంబంధాన్ని కలిగి ఉంటాయి. బహుముఖీన ప్రయోజనం కలిగిన నీటి కొరత కారణంగా ప్రంపచ దేశాల మధ్య జల యుద్ధాలు జరిగే అవకాశాలు లేక పోలేదు. సహజంగా వర్షం రూపంలో ఉచితంగా నీరు లభించడం వల్ల దాని విలువ మనిషికి తెలియడం లేదు. నీటిని పొదుపుగా వాడటం, వర్ష నీటిని నిలువ ఉంచుకోవడం, నల్లా లీకేజీని అరికట్టడం, పర్యావరణ పరిరక్షణతో వర్షాలు పడటం, వాటర్‌షెడ్స్ నిర్మించడం, చెరువులు నింపడం, ఆనకట్టలు కట్టడం, బొట్టు బొట్టు ఒడిసి పట్టడం, భూగర్భ జలాలను కాపాడుకోవడం లాంటి చర్యలు తీసుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా 2.2 బిలియన్ల ప్రజలు సురక్షిత నీటికి దూరంగా ఉన్నారు. జనాభా పెరుగుదల, పారిశ్రామికీకరణ, వ్యవసాయరంగం వల్ల నీటి సమస్య ఏర్పడుతున్నది. కరోనా కల్లోలంలో చేతులను సబ్బుతో కడుక్కోవడం ప్రధానమైన అలవాటుగా మారింది. 2018-28 దశాబ్దాన్ని ఐరాస 'సుస్థిరాభివృద్ధికి నీటి చర్యల అంతర్జాతీయ దశాబ్దం'గా తీసుకోబడింది. పేదరిక నిర్మూలన, ఆర్థిక ప్రగతి మరియు పర్యావరణ పరిరక్షణల సాధనకు నీరు సహకరిస్తుంది. ప్రతి ముగ్గురిలో ఒకరు సురక్షిత నీటికి దూరంగా ఉన్నారు. 2050 నాటికి ప్రపంచవ్యాప్తంగా 5.7 బిలియన్ల ప్రజలు సాలీన కొన్ని మాసాలైనా నీటి కొరతను ఎదుర్కోబోతున్నారు. నీటి లభ్యతతో ఏటా 3.6 లక్షల శిశువుల ప్రాణాలు కాపాడబడుతున్నాయి. 2040 నాటికి ప్రపంచ శక్తి అవసరాలు 25 శాతం మరియు నీటి గిరాకీ 50 శాతం పెరుగుతాయని గమనించారు.

నీటి ఉపయోగాలలో తాగు, సాగు, వంట, స్నానం, జలవిద్యుత్ కేంద్రం, పర్యాటకం, వినోదం, రవాణ, పరిశ్రమలు, వృక్ష సంపద, శరీర శుద్ధి, చేపలు, జల సంపద, కిరణజన్య సంయోగక్రియ, పళ్ళు తోమడం, బట్టలు/పాత్రల శుద్ధి, నిర్మాణ రంగం, శరీర క్రియలు, శరీర ఉష్ణోగ్రత నియంత్రణ, లాలాజలం ఊరడం, కీళ్ళు/కణజాలాలు/వెన్నెముక సంరక్షణలు, మలబద్ధక నివారణ, శారీరక క్రియాశీలత పెరగడం, బరువు నియంత్రణ, రోగాలను అడ్డుకోవడం, శక్తి జననం, రక్త ప్రసరణ, పోషకాల శోషణం, మానసిక స్థితిలో వృద్ధి, చర్మ సౌందర్యం, డీహైడ్రేషన్‌ను నివారించడం, జీర్ణక్రియకు సహకారం లాంటి పలు ప్రయోజనాలు ఉన్నాయి. జలమే జీవనాధారమని, నీరే పర్యావరణ పరిరక్షణకు ఔషధమని, సుజల స్రవంతియే సౌభాగ్య ప్రదాత అని నమ్ముదాం, వెలకట్టలేని నీరే మానవాళికి అపూర్వ ప్రసాదమని భావిద్దాం. బొట్టు బొట్టు నీటిని భద్రంగా ఒడిసి పట్టి దాచుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ఎమ్మెల్సీ సతీష్‌కు కరోనా పాజిటివ్

ఆందోళనలో ప్రజాప్రతినిధులు శాసనసభ సమావేశాల కుదింపునకు ఆలోచన

హైదరాబాద్,మార్చి22(ఆర్ఎన్ఎ): శాసనమండలిలో కరోనా మహమ్మారి కలకలం రేపింది. టీఆర్ఎస్ ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. ఉదయం అసెంబ్లీ ఆవరణలో నిర్వహించిన కరోనా పరీక్షల్లో సతీష్‌కు పాజిటివ్ నిర్ధారణ అయింది. శనివారం ఎమ్మెల్సీ సతీష్.. మండలికి హాజరై బ్జడెట్‌పై మాట్లాడారు. దీంతో మిగతా మండలి సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. సభ్యులందరూ కరోనా పరీక్షలు నిర్వహించుకోవాలని చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. మరోవైపు తెలంగాణలో కరోనా వైరస్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అసెంబ్లీ సమావేశాలకు కరోనా ఎఫెక్ట్ తగిలింది. రాష్ట్ర వ్యాప్తంగా పెరుగుతున్న కరోనా కేసుల కారణంగా అసెంబ్లీ సమావేశాలను ప్రభుత్వం కుదించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. బీఏసీ సమావేశంలో దీనిపై కీలక నిర్ణయం తీసుకోనుంది. అదే విధంగా మంగళవారం శాసనసభలో ద్రవ్యవినిమయ బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఇక షెడ్యూల్ ప్రకారం ఈనెల 26వరకు అసెంబ్లీ సమావేశాలు జరగాల్సి ఉండగా బీఏసీ నిర్ణయం కీలకంగా మారనుంది.

సహజవనరులను కాపాడుకోవడమే లక్ష్యం

ప్రపంచ జలదినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కెసిఆర్

హైదరాబాద్,మార్చి22(ఆర్ఎన్ఎ): ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. నీరు వంటి సహజ వనరులను కాపాడడం ద్వారా ప్రకృతి సమతుల్యాన్ని పరిరక్షించడమే రేపటి తరానికి మనం కూడబెట్టే అత్యంత విలువైన సంపదన్నారు. కేంద్ర ప్రభుత్వం సహా ప్రపంచ జల వనరుల నిపుణులు తెలంగాణలో జరుగుతున్న జల పునరుజ్జీవన కార్యక్రమాలను కొనియాడుతుండటం మనకు గర్వ కారణమని సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణలో అడుగంటి పోయిన జలాలను తిరిగి సమకూర్చే దిశగా సాగునీటి, తాగునీటి పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు పరుస్తున్నదని సిఎం తెలిపారు. మిషన్ కాకతీయ, కాళేశ్వరం వంటి ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా తెలంగాణలో భూ ఉపరితల జలాల లభ్యతను పెంచడం తద్వారా అడుగంటిన భూగర్భ జలాలను భూ పై పొరల్లోకి చేరే విధంగా, జల పునరుజ్జీవన జరుగుతున్నదన్నారు. తెలంగాణ ప్రజలకు మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా స్వచ్ఛమైన, శుద్ధిచేసిన, సురక్షిత తాగునీటిని గడప గడపకూ అందించడం ద్వారా తెలంగాణ తాగునీటి కష్టాలను పారదోలడమే కాకుండా, ఎ÷-లోరైడ్ వంటి ఆరోగ్య సమస్యలకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారాన్ని చూపిందన్నారు. గడచిన ఆరేండ్ల కాలంలో ప్రభుత్వం చేపట్టిన పటిష్ట చర్యల ద్వారా తెలంగాణ జల వనరుల స్వరూపం గుణాత్మకంగా అభివృద్ధి చెందిందన్నారు.

ఆత్మకూరులో ఉద్రిక్తంగా ఇళ్ల కూల్చివేతలు

ఆందోళనలకు దిగిన బాధితులు.అండగా రాజకీయ పార్టీలు పోలీసుల రక్షణలో నిరాఘాటంగా సాగిన కూల్చివేత ప్రభుత్వ తీరుపై మండిపడ్డ టిడిపి నేత లోకేశ్

గంటూరు,మార్చి22(ఆర్ఎన్ఎ): మంగళగిరి మండలం ఆత్మకూరులో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఆక్రమణల తొలగింపు పక్రియ తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పరిస్థితి టెన్షన్ టెన్షన్ మారింది. అక్రమ నిర్మాణాల పేరుతో కొన్ని నివాసాలను అధికారులు ప్రొక్లెయిన్‌లతో కూల్చేశారు. అయితే అంతకుముందు బాధితులు ఆ కూల్చివేతను అడ్డుకునేందుకు శతవిధాల ప్రయత్నించారు. కానీ అప్పటికే భారీగా మోహరించిన పోలీసులు వారిని పక్కకు నెట్టి కట్టడాలను పడగొట్టారు. నిర్మాణాలకు సంబంధించిన కేసు న్యాయస్థానంలో విచారణలో ఉండగానే అధికారులకు కూల్చివేతలకు ఒడి గట్టారని బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు. ఐదు పదేళ్లు కాదు.. తాము 40 ఏళ్లుగా ఇదే ప్రాంతంలోనే ఉంటున్నా.. ఇళ్ల స్థలాలు కేటాయించకుండా కట్టడాలను ఎలా తొలగిస్తారని బాధితులు ప్రశ్నించారు. అయినా అధికారులు వారి వాదనను పట్టించుకోలేదు. దీంతో బాధితులకు అండగా టీడీపీ, వాపక్ష నేతలు అక్కడకు భారీగా చేరుకుని అధికారులను నిలదీశారు. ప్రత్యామ్నాయ స్థలాలు చూపించాకే ఖాళీ చేయించాలని.. అప్పటి వరకు కూల్చివేతలు ఆపాలని వారు డిమాండ్ చేశారు. దీంతో అధికారులకు, బాధితుల తరపున వచ్చిన నేతలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ప్రాణాలనైనా ఇస్తాం తమ ఇళ్లను కాపాడుకుంటాం అంటూ బాధితులు ఆందోళనకు దిగారు. కనీసం కోర్టు తీర్పు వచ్చినంత వరకు అయినా ఆగాలని డిమాండ్ చేశారు. అయితే అధికారులు, పోలీసులు వినలేదు. వారితో బలవంతంగా ఇల్లు ఖాళీ చేయించారు. దీంతో చాలాసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం కనిపించింది. ప్రభుత్వం, అధికారుల తీరుపై టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ మండిపడ్డారు. లోకేష్ గెలిస్తే మంగళగిరిలో పేదల ఇళ్లు కూల్చేస్తాడు అని ఎన్నికల్లో అసత్య ప్రచారం చేసారని.. కానీ ఇప్పుడు వైసీపీ నేతలు. ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి మానవత్వం లేకుండా రోజుకో చోట పేదల గూడు కూల్చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పాపం వైసీపీ నేతలను ఊరికే వదిలేయదన్నారు. మంగళగిరి నియోజకవర్గం, ఆత్మకూరు గ్రామంలో 40 ఏళ్లుగా నివాసముంటున్న పేదల ఇళ్లను దుర్మార్గంగా కూల్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. ఇళ్ల సమస్య కోర్టు పరిధిలో ఉన్నా ఎమ్మెల్యే ఒత్తిడితో అధికారులు, పోలీసులు ప్రజలను కట్టుబట్టలతో నడి రోడ్డు మీదకి నెట్టేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండేళ్లలో పేదలకు ఒక్క ఇళ్లు కట్టని జగన్ రెడ్డి ప్రభుత్వానికి పేదలు కష్టపడి నిర్మించుకున్న ఇంటిని ధ్వంసం చేసే హక్కు ఎవరిచ్చారని ఆయన ప్రశ్నించారు. పేదలకు న్యాయం జరిగే వరకూ వారికి టీడీపీ అండగా పోరాడుతుంది లోకేష్ స్పష్టం చేశారు. రెండేళ్లలో పేదలకు ఒక్క ఇళ్లు కట్టని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేదలు కష్టపడి నిర్మించుకున్న ఇళ్లను ధ్వంసం చేసే హక్కు ఎవరిచ్చారని? నిలదీశారు. పేదలకు న్యాయం జరిగే వరకూ టీడీపీ అండగా ఉంటుందని.. వారి తరపున పోరాడుతామని నారా లోకేష్ హామీ ఇచ్చారు.

భార్యాభర్త ఉద్యోగులకు శుభవార్త

ఒకే జిల్లాకు వచ్చేలా బదిలీ ప్రక్రియ

హైదరాబాద్,మార్చి22(ఆర్ఎన్ఎ): ప్రభుత్వ ఉద్యోగులైన భార్యాభర్తలకు సీఎం కేసీఆర్ శుభవార్త వినిపించారు. ఇది భార్యాభరత్లుగా ఉన్న వారికి మరింత తీపి వార్తగా చెప్పుకోవాలి. వేర్వేరు జిల్లాల్లో పనిచేస్తున్న భార్యాభర్తలైన ఉద్యోగ, ఉపాధ్యాయులు ఒకే జిల్లాలో పనిచేయడానికి వీలుగా అంతర్ జిల్లా బదిలీల పక్రియను ప్రభుత్వం వెంటనే ప్రారంభిస్తుందని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. శాసనసభ వేదికగా పీఆర్సీ ప్రకటించిన సందర్భంగా కేసీఆర్ ఈ విషయాన్ని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఉపాధ్యాయులు వారి రాష్ట్రానికి తిరిగి వెళ్లేందుకు ప్రభుత్వం అనుమతి ఇస్తుంది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేస్తాం అని సీఎం పేర్కొన్నారు. కేజీబీవీల్లో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది అని చెప్పారు. విధి నిర్వహణలో మరణించిన సీ.పీ.ఎస్.(కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం) ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఫ్యామిలీ పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.

తెలంగాణలో లాక్‌డౌన్ యోచన లేదు : హెల్త్ డైరెక్టర్

హైదరాబాద్, మార్చి 22: తెలంగాణలో లాక్‌డౌన్, కర్ఫ్యూ విధించే యోచనలేది ప్రస్తుతానికి లేదని హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు స్పష్టంచేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. విద్యాసంస్థల్లో కరోనా కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని తెలిపారు. విద్యార్థుల ద్వారా ఇంట్లోని వారికి కరోనా సోకే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. పాజిటివ్ కేసుల పెరుగుదలను బట్టి సెకండ్ వేవ్ అనే భావిస్తున్నామని అన్నారు.

కరోనా నియంత్రణకు ప్రజలంతా సహకరించాలి. ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించాలని, భౌతికదూరం పాటించాలని శ్రీనివాస రావుసూచించారు. అర్హులందరూ టీకా వేయించుకోవాలని, వ్యాక్సినేషన్ పెరిగితే వైరస్ నియంత్రణలోకి వస్తున్నది అన్నారు. కరోనా నియంత్రణకు గతేడాది ఎలాంటి చర్యలు చేపట్టామో.. ఇప్పుడూ అవే మళ్లీ మొదలయ్యాయని తెలిపారు. ప్రజల అప్రమత్తతోనే కరోనా నియంత్రణ సాధ్యమని పేర్కొన్నారు. కరోనా కట్టడికి ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

కొత్తగా ఎన్నికైన కార్పొరేటర్ హఠాన్మరణం

విశాఖపట్నం,మార్చి22(ఆర్ఎన్ఎ): విశాఖపట్నంలో ఇటీవల మునిసిపల్ ఎన్నికల్లో కార్పొరేటర్‌గా గెలుపొందిన సూర్యకుమారి ఆకస్మికంగా మరణించారు. విశాఖ నగరంలోని 61 వార్డు నుంచి కార్పొరేటర్‌గా ఆమె గెలుపొందారు. విశాఖ పారిశ్రామిక వాడలో నివాసముంటున్న ఆమె నివాసంలో ఆదివారం రాత్రి మరణించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. సూర్యకుమారి మృతితో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. హత్య జరిగి ఉంటుందా లేదా అనారోగ్యం కారణంగా మృతిచెందారా అనే కోణంలో దర్యాప్తు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

హైదరాబాద్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్

-లోక్‌సభలో రంజిత్ రెడ్డి డిమాండ్

న్యూఢిల్లీ,మార్చి22(ఆర్ఎన్ఎ): దేశంలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటు ఎంతో అవసరమని, హైదరాబాద్‌లో కూడా ఓ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని టీఆర్ఎస్ ఎంపీ రంజిత్ రెడ్డి డిమాండ్ చేశారు. లోక్‌సభలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్‌కు స్కిల్ డెవలప్మెంట్ అన్న అంశంపై ప్రశ్న వేశారు. ఆ సమయంలో ఎంపీ రంజిత్ మాట్లాడుతూ.. ఉద్యోగ అవకాశాలు ఉన్నా.. నైపుణ్యం లేకపోవడం వల్ల చాలా మంది యువత ఇబ్బందిపడుతున్నట్లు ఆయన తెలిపారు. ముంబై, అహ్మదాబాద్, కాన్పూర్‌లలో మాత్రమే స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఉన్నాయని, దక్షిణ భారత్‌లోనూ ఓ కేంద్రాన్ని ఓపెన్ చేయాలని, హైదరాబాద్‌లో ఆ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. దీనిపై స్కిల్ డెవలప్మెంట్ శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండే మాట్లాడుతూ.. ఆయా రాష్ట్రాల అభ్యర్థనలను పరిగణలోకి తీసుకున్నట్లు తెలిపారు.

కింగ్ కోబ్రాను తుదముట్టించిన ముంగిస

వైరల్‌గా మారిన పాము-ముంగిసల వీడియో

హైదరాబాద్,మార్చి22(ఆర్ఎన్ఎ): ప్రపంచంలో అత్యంత విషపూరితమైన కింగ్ కోబ్రాను ఓ ముంగిస తనదైన తీరులో మట్టి కరిపించింది. బుసకొడుతూ వచ్చిన నాగును మెడలు పట్టి తుంచేసింది. తరవాత నింపాదిగా పొదల్లోకి వెళ్లింది. ఇప్పుడీ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కింగ్ కోబ్రాలంటే

మనిషితో పాటు అన్ని జీవులకు కూడా భయమే. అది పడగెత్తి కాటేస్తే ఇక అంతే సంగతులు. అయితే ఈ పాము కూడా ఒక జీవిని చూసి తన ప్రాణాలు కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుంది. అదే ముంగిస. ఆ రెండు ఎక్కడ ఎదురుపడినా యుద్ధమే. చెట్టు కొమ్మపై కింగ్ కోబ్రా ఉంది. ఇంతలో అక్కడకు వచ్చిన ముంగిసను చూసి పారిపోయేందుకు ప్రయత్నించింది. దీంతో ముంగిస ఒక్కసారిగా పైకి దూకి పాము మెడ అందుకుంది. దీంతో పాము తన ప్రాణాలు కాపాడుకునే ప్రయత్నం చేసింది. అయినా ఫలితం లేకపోయింది. పామును చంపిన ముంగిస పొదల్లోకి తీసుకుపోయింది. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయింది.

ఫ్రంట్ లైన్ వారియర్స్‌ను రోడ్డున పడేశారు: అచ్చన్న

అమరావతి,మార్చి22(ఆర్ఎన్ఎ): ఫ్రంట్ లైన్ వారియర్స్‌ను వైసీపీ ప్రభుత్వం వేధింపులకు గురి చేయడం బాధాకరమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ ప్రాణాలకు తెగించి విధులు నిర్వర్తించిన వారియర్స్‌ను ప్రభుత్వం రోడ్డున పడేసిందని మండిపడ్డారు. కరోనా విధుల్లో పాల్గొన్న వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తామని ప్రభుత్వం మాట తప్పిందన్నారు. గుంటూరులో కోవిడ్ ఉద్యోగుల దీక్షను భగ్నం చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. వారియర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలని, విధుల్లో మృతి చెందిన వారియర్స్ కుటుంబాలకు రూ. 50 లక్షల భీమా అందించాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

చందుర్తి లో ఉపాధ్యాయ సంఘం నాయకుల సంబరాలు

రాజన్న సిరిసిల్లా, మార్చి 22 (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు 30 శాతం పిఆర్సిని పెంచడంతో చందుర్తి మండల కేంద్రంలో సోమవారం ఉపాధ్యాయులు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరిపారు, తెలంగాణ అసెంబ్లీలో ఉపాధ్యాయులకు 30 శాతం పిఆర్సి ని పెంచుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటన చేయడంతో మండల కేంద్రంలో ఉపాధ్యాయులు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఎడ్ల కిషన్ మాట్లాడుతూ ఉద్యోగులకు 61 సంవత్సరాలు పదవీ విరమణ పెంచుతూ, సిపిఎస్ ఉద్యోగులకు కుటుంబ పెన్షన్, కేజీబీవీ ఉపాధ్యాయులకు 180 రోజుల తో కూడిన వేతన సెలవులు ఇవ్వడం అభినందనీయమన్నారు,అలాగే ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పిస్తూ నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుప్పల శ్రీనివాసచారి, మల్యాల యుగేందర్, వికృతి లక్ష్మీనారాయణ, హన్మాండ్లు, పర్శరాములు,ర్యాకం రవి, వనిత అనూష,ఉమాదేవి, రాధ, కవిత తదితరులు పాల్గొన్నారు.

నీటి పొదుపు పై అవగాహన సదస్సు..

రాజన్న సిరిసిల్లా, మార్చి 22 (నేటినిజం ప్రతినిధి):ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా చందుర్తి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు, మండల అభివృద్ధి అధికారి రవీందర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు నీటి పొదుపు పై వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు,

ఈ సందర్భంగా చందుర్తి మండల అభివృద్ధి అధికారి రవీందర్ మాట్లాడుతూ మనం నివసించే భూగోళంలో లో 70 శాతానికి పైగా నీరు ఉందని అయితే ఇందులో శుభ్రమైన నీరు చాలా స్వల్ప భాగం మాత్రమేనని మొత్తం భూగోళం లోని నీటిలో దాదాపు 2.7 శాతం మాత్రమే శుభ్రమైన నీరు . ప్రపంచ మొత్తంలో లభ్యమయ్యే పరిశుభ్రమైన నీటి లో ఒక శాతం కంటే కూడా తక్కువ పరిమాణంలో నీరు మానవ వినియోగానికి నేరుగా ఉపయోగపడుతుందన్నారు, మనకు కనీసం 30 నుండి 50 లీటర్ల పరిశుభ్రమైన సురక్షితమైన నీరు అవసరం కానీ ఇప్పటికీ కొన్ని కోట్ల మంది ప్రజలకు సురక్షితమైన నీరు అందుబాటులో లేదన్నారు, ప్రపంచంలో జనాభా విపరీతంగా పెరగడం పరిశ్రమల కాలుష్యం వల్ల నీరు కాలుష్యం చెంది ప్రపంచంలో యుద్ధాల వల్ల కలిగే నష్టాలు కంటే కలుషిత నీరు త్రాగడం వల్ల అనేకమంది ప్రతి ఏటా మరణిస్తున్నారన్నారు,రాబోయే కాలంలో లో తాగు నీటికి వ్యవసాయానికి తీవ్ర నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉన్నందున ప్రతి ఒక్కరు నీటిని పొదుపుగా వాడి వినియోగించుకోవాలన్నారు, రాబోయే తరానికి సురక్షితమైన నీటిని అందించడం ప్రతి ఒక్కరి కర్తవ్యం అన్నారు,

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బోయినపల్లి తిరుపతి, విక్కుర్తి లక్ష్మీనారాయణ, ఏపీవో రాజయ్య, ఉపాధ్యాయులు రవి, లక్ష్మీనారాయణ, అనుష్క,సత్యనారాయణ, రాజేష్ ,చంద్రకళ ,నరేష్, సత్యనారాయణ ,ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కరోనా పరీక్షలు

రాజన్న సిరిసిల్లా, మార్చి 22 (నేటినిజం ప్రతినిధి):చందుర్తి మండలం లోని నర్సింగాపూర్, బండపల్లి, మల్యాల,సనుగుల, చందుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సోమవారం కరోనా పరీక్షలు నిర్వహించారు, మండలంలో కేవలం నర్సింగాపూర్ గ్రామంలో ఒకరికి పాజిటివ్ గా తేలింది, కరోనా పాజిటివ్ వచ్చిన విద్యార్థిని 17 రోజులపాటు హోమ్ ఐసోలేషన్ లో పెట్టడంతోపాటు కోవిడ్ మెడిసిన్ కిట్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు, గ్రామాల్లో కరోనా కేసులు క్రమేనా పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ కనీస జాగ్రత్తలు పాటించాలన్నారు,ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మాస్కులు ధరించడం, భౌతిక దూరాన్ని పాటించడం తో పాటు చేతులను ఎప్పటికప్పుడు శుభ్రంగా కడుక్కోవల్లన్నారు, దగ్గు, జలుబు, జ్వరం లాంటి లక్షణాలతో బాధపడుతున్న వారు తప్పనిసరిగా మీ సమీప ఆరోగ్య కేంద్రంలో కరోనా పరీక్షలు చేసుకోవాలన్నారు,

హరితహారంతో పెరిగిన అటవీశాతం

స్థానిక నేతలకు బాధ్యతలతో పక్కాగ పథకం అమలు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

హైదరాబాద్,మార్చి22(ఆర్ఎన్ఎ): హరితహారం కార్యక్రమం వల్ల తెలంగాణలో అటవీ శాతం 3.67శాతం పెరిగిందని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 217.406 కోట్ల మొక్కలు నాటామని తెలిపారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా హరితహారం కార్యక్రమంపై సభ్యులు బాల్క సుమన్, రేఖానాయక్ తదితరులు అడిగిన ప్రశ్నలకు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సమాధానం ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణలో భాగంగా చేపట్టిన వివిధ కార్యక్రమాలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. తెలంగాణలో అటవీ శాతం 3.67శాతం పెరిగినట్లు సర్వే ఆఫ్ ఇండియా ప్రకటించడం హరితహార కార్యక్రమం ద్వారా సాధించిన విజయమేని అన్నారు. ఇకపోతే హరితహారంలో పంచాయితీ, మున్సిపల్ ప్రతినిధులు బాధ్యత వహించి మొక్కల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అలాగే ఎమ